పేజీలు :12
వెల :3/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 70 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 11-6-2026 పేజీలు 12 వేల

# కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం!

### సోనియాగాంధీ ప్రతిపాదన.. సమయం కోరిన మమత.. పార్టీలో కీలక పోస్టుల ఆఫర్

**న్యూఢిల్లీ, జూన్ 10: మీడియా టుడే**

పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు తెలిసింది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు. టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ మంగళవారం ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. తృణమూల్‌పై బీజేపీ ఒత్తిడి పెరుగుతుండడం పట్ల సోనియా ఆందోళన వ్యక్తం చేశారని, కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా



బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. ఇదిలావుంటే, ప్రస్తుత పరిణామాలపై చర్చించేందుకు.. గురువారం బెంగాల్ నేతలతో కాంగ్రెస్ అగ్రనేతలు భేటీ కానున్నారు. ఈ వ్యవహారంపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి సుకాంత్ మజుందార్ స్పందిస్తూ.. "నాలుగు గోడల మధ్య వారు ఏం చర్చించారో తెలియదు. కాబట్టి, ఈ వ్యవహారంపై నేనేమీ వ్యాఖ్యానించను. కానీ, మమత తిరిగి వస్తానంటే కాంగ్రెస్ కార్యకర్తలు అంగీకరిస్తారా.. అనేది చూడాలి." అని అన్నారు.

టీఎంసీని విలీనం చేయాలన్న సోనియా ప్రతిపాదనకు మమతా బెనర్జీ అంగీకరిస్తే.. దాదాపు 28 ఏళ్ల తర్వాత ఆమె తన సొంత గూటికి చేరినట్టు అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగట?స్రతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం కుదరదని తిరుగుబాటు ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ వ్యాఖ్యానించారు. తనకు 64 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని తెలిపారు. పార్టీ అధిష్ఠానం తీరు నచ్చనివారే..తన వెంట వచ్చారని, ఇప్పుడు పార్టీతో కలిసి కాంగ్రెస్‌లో విలీనం అయ్యేందుకు వారెవరూ సిద్ధంగా లేరని అన్నారు. తమను లెజిస్లేటివ్ పార్టీగా గుర్తించాలని కోరుతూ అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ ఇవ్వనున్నట్టు చెప్పారు. టీఎంసీ ఎంపీలది కూడా ఇదే మాట అని ఆయన పేర్కొన్నారు. ఇక, పార్టీ నుంచి సస్పెండ్ అయిన రిజు దత్తా విలీన ప్రతిపాదనపై మరింత తీవ్రంగా స్పందించారు. "తిరుగుబాటు ఎమ్మెల్యేలు 80కి 64 మంది ఉన్నారు. ఎంపీలు 20కి 15 మంది ఉన్నారు. ఇక, ఎవరు ఎవరిలో విలీనం అవుతారు?."అని ఆయన ప్రశ్నించారు.

### ఆర్వో నిర్ణయం చట్టవిరుద్ధం..

# రద్దు చేయండి

### అసలు కేసే లేదు.. ఏం దాచారని మీనాక్షి నామినేషన్ తిరస్కరిస్తారు?



**న్యూఢిల్లీ, జూన్ 10 మీడియా టుడే**

మధ్యప్రదేశ్ రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. రిటర్నింగ్ అధికారి (ఆర్వో) తీసుకున్న నిర్ణయం పూర్తిగా చట్టవిరుద్ధమని, దానిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఆమెపై అసలు క్రిమినల్ కేసే లేదని.. అలాంటప్పుడు దేన్ని దాచారని నామినేషన్‌ను రద్దు చేశారని ప్రశ్నించింది. రాజ్యాంగంలోని 'ఆర్టికల్ 324' కింద ఎన్నికల సంఘానికి ఉన్న విశేషాధికారాలను ఉపయోగించి.. ఆర్వో జారీ చేసిన అన్యాయమైన ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ అత్యున్నత బృందం న్యూఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌తోపాటు ఇతర కమిషనర్లకు ఫిర్యాదు చేసింది. కేసీ వేణుగోపాల్, అభిషేక్ మను సింఘ్వి, వివేక్ తంఖా, రణదీప్ సింగ్ సుర్జేవాలా, జైరాం రమేశ్, దీపాదాస్ మున్షి, భూపేశ్ బఘేల్, మీనాక్షి నటరాజన్‌లతో కూడిన కాంగ్రెస్ బృందం ఈ అంశంపై ఈసీతో సుదీర్ఘంగా చర్చించింది. నామినేషన్ తిరస్కరణకు దారితీసిన పరిస్థితులు, రిటర్నింగ్ అధికారి నిర్ణయంలోని న్యాయపరమైన లోపాలను ఆధారాలతో సహా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. అనంతరం ఏఐసీసీ న్యాయ, ఆర్టీఐ, మానవహక్కుల విభాగం చైర్‌పర్సన్ అభిషేక్ మను సింఘ్వి మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడానికి.. రిటర్నింగ్ అధికారి (ఆర్వో) చూపిన కారణాలకు చట్టపరమైన ఆధారాలు లేవని సింఘ్వి ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఏదైనా క్రిమినల్ కేసులో కోర్టు నేరాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత మాత్రమే అది కేసుగా మారుతుందన్న ప్రాథమిక న్యాయ సూత్రాన్ని ఆర్వో విస్మరించారు.

# సుస్థిరతకే పట్టం

### 12 ఏళ్ల పాలన ప్రజల పరిణతికి తార్కాణం



**న్యూఢిల్లీ, జూన్ 10 మీడియా టుడే**


దేశాభివృద్ధికి రాజకీయ సుస్థిరత, స్థిర ప్రభుత్వం ఉండటం అవసరమని ప్రజలు గుర్తించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లుగా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి...12 ఏళ్లు ప్రధానిగా కొనసాగిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాలనారికార్డును బ్రేక్ చేసిన మోదీకి అభినందనగా ఢిల్లీలో ఎన్డీయే కూటమి నేతలు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. ప్రధాని మోదీ మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యం ఒక పార్టీకి, ఒక ప్రభుత్వానికి సంబంధించింది ఎంతమాత్రం కాదని, అదిప్పుడు ప్రతి ఒక్కరి సంకల్పంగా మారిందని తెలిపారు. 'ప్రజలను దేవుని ప్రతిరూపాలుగా తలుస్తాను' అని ఆయన వ్యాఖ్యానించారు. తొలిసారి ప్రధాని బాధ్యతలు తీసుకున్న 2014కు ముందు పరిస్థితులను మోదీ గుర్తుచేసుకున్నారు. "2014కు ముందు కొన్ని దశాబ్దాలపాటు రాజకీయాల్లో, పాలనలో తీవ్రమైన సంక్షోభాలు, అస్థిరత రాజ్యమేలాయి. స్థిరమైన ప్రభుత్వం ఏం చేయగలుగుతుందనేది ఇన్నాళ్లకు ప్రజలు గ్రహించగలిగారు. వారి పరిణతికి నిదర్శనంగానే 12 ఏళ్లుగా పాలిస్తున్నాం. కాంగ్రెస్ దుర్మార్గపు ఉచ్చునుంచి దేశాన్ని రక్షించడం ఎన్డీయే కూటమి సాధించిన గొప్ప విజయం. మాకు ముందు పాలించిన కాంగ్రెస్ దేశ ప్రజలకు ద్రోహం చేసింది. 2014 నాటికి ప్రజలకు ఎన్డీయే ఆశాకిరణంగా కనిపించింది. కాంగ్రెస్‌ను ప్రతిసారీ తిరస్కరించడం ద్వారా మా ప్రభుత్వంపై వారు సంపూర్ణ విశ్వాసం ప్రకటించారు. ఈ విజయం ఎన్డీయే భాగస్వామ్య నేతలందరికీ చెందుతుంది" అని మోదీ వ్యాఖ్యానించింది. భారత తొలి ప్రధాని నెహ్రూ పాలనా రికార్డును బద్దలుకొట్టి దేశంలో అత్యధిక కాలం ప్రధానమంత్రిగా కొనసాగిన ఘనత సాధించిన మోదీకి కేంద్ర క్యాబినెట్, ఎన్డీఏ కూటమి సభ్యులు నీరాజనాలు పట్టారు. ప్రధానమంత్రిగా మోదీ జరిపిన 12 ఏళ్ల యాత్ర భారత ప్రజాస్వామ్య చైతన్యానికి, ప్రజా విశ్వాసానికి, ప్రజల భాగస్వామ్యానికి సంకేతమంటూ...కేంద్ర క్యాబినెట్ తీర్మానించింది. బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశానికి మోదీ హాజరైనప్పుడు, మంత్రులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో అభినందించారు. ఒక ప్రభుత్వాధినేతగా మోదీ పాతికేళ్ల నిరంతర ప్రజాసేవ చేసిన నేతగా చరిత్ర సృష్టించారన్నారు. 2014లో తనను తాను ప్రధాన సేవకుడుగా అభివ ర్ణించుకున్న మోదీ సబ్ కీ సాథ్, సబ్ కీ విశ్వాస్ మంత్రానికి కట్టుబడి ఉన్నారని కొనియాడింది.

# కరువు.. కుంభవృష్టి..

### ఎల్‌నినోతో దేశంలో మారుతున్న వాతావరణం

**న్యూఢిల్లీ/ హైదరాబాద్, జూన్ 10 మీడియా టుడే**

దేశ వ్యవసాయ రంగాన్ని ఎల్‌నినో చుట్టుముడుతోంది. దేశానికి అత్యధిక వర్షాలు అందించే నైరుతి రుతుపవనాలు ఇప్పటికే ఆలస్యంగా దేశంలోకి ప్రవేశించాయి. వచ్చిన తర్వాత కూడా వేగంగా విస్తరించటం లేదు. రెండుమూడేళ్లకోసారి ఎల్‌నినో పరిస్థితులు ఏర్పటం సర్వసాధారణమే అయినా.. ఈసారి వచ్చేది సూపర్ ఎల్‌నినో అని, దాని ప్రభావం దారుణంగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దేశంలోని చాలా భాగం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, కొన్ని ప్రాంతాల్లో మాత్రం అతి తక్కువ సమయంలో కుంభవృష్టి కురిసి వరదలు వస్తాయని అంటున్నారు. తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం ఇప్పటికే కనిపిస్తోందని పేర్కొంటున్నారు. పసిఫిక్ మహాసముద్ర ఉపరిత ల ఉష్ణోగ్రతలు తక్కువసమయంలో ఒకటిరెండు డిగ్రీల సెల్సియస్ వరకు వేడెక్కడటం వల్ల భూమధ్యరేఖా మండలంలో తూర్పు నుంచి పశ్చిమానికి స్థిరంగా వీచే సముద్ర వ్యాపార పవనాలు బలహీనడటం లేదా తిరోగమించటమే ఎల్‌నినో. దక్షిణాసియాకు అత్యధిక వర్షాలనిచ్చేది ఈ పవనాలే. అవి బలహీనపడటంవల్ల భారతదేశ రుతుపవన వ్యవస్థ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. సమయానికి వర్షాలు పడవు. ఒక వర్షానికి మరో వర్షానికి మధ్య ఉండే విరామ కాలం సుదీర్ఘంగా ఉంటుంది. దీంతో వాతావరణం పొడిగా మారి పంటలు ఎండిపోతాయి. కొన్నిచోట్ల ఉన్నట్లుండి కుంభవృష్టి కురుస్తుంది. దీనివల్ల ఆకస్మికవరదలు వస్తాయి. అంటే దేశంలో ఒకప్రాంతం నీట మునిగితే మరోప్రాంతం కరువుతో అల్లాడుతుందన్నమాట. ఈసారి మనదేశంలో ఇలాంటిపరిస్థితులే కనిపించనున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలు బలహీనపడి అత్యధిక రాష్ట్రాల్లో ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతాయని భారత వాతావరణ విభా గం ఇప్పటికే ప్రకటించింది. మధ్య, ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో సాధారణం కంటే చాలా తక్కువ వర్షా లు కురుస్తాయని పేర్కొంది. సాధారణ వర్షపాతంలో దాదాపు సగమే ఉండవచ్చని అంచనా వేసింది. మనదేశంలో వ్యవసాయ రంగం ఇప్పటికీ దాదాపు 50% రుతుపవనాలపైనే ఆధారపడి ఉంది. ఎల్‌నినో ప్రభావంపై త్వరలో ప్రకటన చేస్తామని భారత వాతావరణ సంస్థ(ఐఎండీ) డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. మరోవైపు




ఎల్‌నినో ఇప్పటికే ఏర్పడిందని జపాన్ వాతావరణ సంస్థ బుధవారం వెల్లడించింది. వ్యవసాయం, ఇంధనం, రవాణా, ఆహార వ్యవస్థలపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపనున్న ట్టు ప్రపంచ ఆర్థిక సంస్థ (డబ్ల్యూఈఎఫ్) హెచ్చరించింది. వర్షపాతం తగ్గితే పంట దిగుబడులు తగ్గి ఆహార సరఫరాను ప్రభావితం చేస్తుంది. అది నిత్యావసరాల ధరల పెరుగుదలకు కారణమవుతుంది. నదులు, రిజర్వాయర్లలో నీటి నిల్వ లు తగ్గి తాగునీటికి కొరత ఏర్పడనుంది. జలవిద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం చూపుతుంది. అధిక వేడి వల్ల ఫ్యాన్లు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల వినియోగం పెరిగి, విద్యుత్ నెట్‌వర్క్‌లపైనా ఒత్తిడి పెరగనుంది. అయితే, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఐవోడీ (ఇండియన్ ఓసియన్ డైపోల్) సానుకూలంగా మారి రుతుపవనాలను బలోపేతం చేస్తుందని ఆస్ట్రేలియా వాతావరణ సంస్థ తెలిపింది. తెలంగాణలో జూన్ ప్రారంభంలో వర్షాలు ఉన్నా, తర్వాత తీవ్ర పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మొత్తం రుతుపవన కాలంలో 50 శాతం సాధారణ వర్షాలుంటే, మిగిలిన 50 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందంటున్నారు. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షపాతం ఉంటుందని, సెప్టెంబర్‌లో లోటు ఉంటుందని అంటున్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క జిల్లాలోనూ ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం లేదని చెబుతున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, వరంగల్, జనగాం, సిద్దిపేట, సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణ వర్షపాతం ఉంటుందని, మిగిలిన అన్ని జిల్లాల్లో లోటు ఉంటుందని పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జూన్‌లో కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువవర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. మధ్య కోస్తాంధ్రలో ఎండల తీవ్రత పెరగడం, వడగాలులు, సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

# ఫ్యూచర్ సిటీ 8 ఏళ్లలో పూర్తి

### న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ పడేలా నిర్మిస్తాం

రంగారెడ్డి, ప్రపంచానికి దిక్సూచిగా.. న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ పడేలా భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ఎనిమిదేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరు అడ్డుపడినా అడ్డంగా తొక్కుకుంటూ పోతామని హెచ్చరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మించిన 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' (ఎఫ్‌సీడీఏ) భవనాన్ని రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, రేపటి తరాల కోసం ఫ్యూచర్ సిటీకి శ్రీకారం చుట్టామన్నారు. ప్రపంచానికి దిక్సూచిగా నిలిచే విధంగా ఆధునిక మౌలిక సదుపాయాలు, పర్యావరణహిత ప్రణాళికలు, అత్యాధునిక సాంకేతికతతో తీర్చిదిద్దుతామన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఫ్యూచర్‌సిటీలోకి గ్రీన్ ఫార్మా, గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు, ఐటీ కంపెనీలతో పాటు ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని.. అలాంటి వారిని ప్రజలు బండకేసి కొడతారని, వారికి రాజకీయంగా భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ఆనాడు రామాయణంలో రావణాసురుడు ఉన్నట్లుగా ఈనాడు శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉండి మారీచుడు, సుభాహులను రోడ్డు మీదకు వదిలాడని.. పెద్ద రాక్షసులు, పిల్ల రాక్షసులు కలిసి భారత్ ఫ్యూచర్ సిటీనీ అడ్డుకుంటాం... రద్దు చేస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. 'మీరు రద్దయిన రూ.వెయ్యి నోటు లాంటివాళ్లు. మీకు భవిష్యత్తు లేదు. మిమ్మల్ని తెలంగాణ ప్రజలు తిరస్కరించారు. స్మశానానికి పంపారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు' అని పేర్కొన్నారు. హైటెక్ సిటీ, ఔటర్



రింగురోడ్డు, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఐటీ కంపెనీలు, ఫార్మాకంపెనీలు, జీనోమ్ వ్యాలీ వద్దని అడ్డుకున్న వాళ్లు ఆ రోజుల్లో కూడా ఉన్నారని.. ప్రజలు బాగుపడవద్దని కొందరు కుట్రలు, కుతంత్రాలు చేశారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆనాటి సీఎంలు వాటికి ఆగిపోయి ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకుపోకపోతే ఈనాడు ఐటీ రంగంలో 10 లక్షల మంది తెలంగాణ పిల్లలు రాణించేవారా? ఒక్కసారి ఆలోచించాలని ప్రజల్ని సీఎం కోరారు. ఏడ్చే వాళ్ల ముందు మనం జారిపడినట్లుగా కాకుండా మనం మరింత అభివృద్ధి సాధించాలన్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది డిసెంబరులో ఫ్యూచర్‌సిటీ పనులు ప్రారంభించి ఇప్పుడు కార్యాలయం ప్రారంభిస్తున్నామని, ఇది ప్రభుత్వ పనితనానికి, అధికారుల ప్రణాళికలకు నిదర్శమన్నారు. కులీకుతుబ్‌షాలు, నిజాంలు హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి అద్భుతంగా విస్తరించడం వల్ల ప్రపంచ పటంలో నగరానికి గొప్ప గుర్తింపు వచ్చిందని సీఎం గుర్తు చేశారు. సైబరాబాద్.. రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చిందని, తెలంగాణకు వచ్చే ఆదాయంలో 60 శాతం ఇక్కడ నుంచే వస్తుందన్నారు. ఈనాడు సైబరాబాద్ ప్రాంతంలో ఎకరా రూ.200 కోట్లు పలుకుతోందని, బంగారం కంటే రంగారెడ్డి జిల్లా భూములే ఎక్కువ విలువ అని నిరూపించిన చరిత్ర సైబరాబాద్‌దే అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల సందర్భంగా ఎదురైన ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం చేస్తామన్నారు. డిసెంబరు నెలలో మళ్లీ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోని గ్రామాలను సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగం చేస్తున్నామని, ఈ ప్రాంతాలను అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెరగాలి

**ఎస్పీ రోహిత్ రాజు - సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 10(మీడియా టుడే):** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ గ్రామసభకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజుముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాముఖ్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వీయ క్రమశిక్షణతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్‌లోడ్ వల్ల కలిగే ప్రమాదాలను ఎస్పీ వివరించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను వివరిస్తూ, నేరాల నియంత్రణతో పాటు కేసుల పరిష్కారంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.అనంతరం సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేసిన ఎస్పీ, త్వరగా డబ్బు సంపాదించాలని ఆశపడే వారే ఎక్కువగా మోసాలకు గురవుతున్నారని చెప్పారు. ఓటీపీ ట్రాప్‌లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే సైబర్ నేరాల గురించి వివరించారు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే నేర రహిత జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెంను తీర్చిదిద్దవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ,మోటారు వాహనాల అధికారి వెంకట రమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు,ఎస్సైలు ,సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లలో వేగం పెంచాలి

**వీవో భవనాల నిర్మాణాలు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**గిరిజన ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించాలి - జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా జూన్10(మీడియా టుడే)**

ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల భాగస్వామ్యాన్ని పెంచాలని, వీవో భవనాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఉపాధి హామీ పథకం, వీవో భవనాల నిర్మాణ పురోగతి, ఇందిరమ్మ ఇండ్లు, ప్లాంటేషన్, సామాజిక భద్రతా పెన్షన్లు, ఇందిరా మహిళా శక్తి కేంద్రం, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య గణనీయంగా పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.వీవో భవనాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి దశలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని ఆదేశించారు. నాటిన మొక్కల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.జిల్లాలో అమలవుతున్న వివిధ కేటగిరీల సామాజిక భద్రతా పెన్షన్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన పెన్షన్ దరఖాస్తులను ఎప్పటి కప్పుడు పరిశీలించి అర్హులైన వారి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా ఇందిరా మహిళా శక్తి కేంద్రం భవనం ప్రారంభోత్స వానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిర్చి--పసుపు ప్రాసెసింగ్ యూనిట్, ఇప్పపూల లడ్డు తయారీ యూనిట్ కార్యకలాపాలు, ఉత్పత్తుల క్రయవిక్రయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించి, మార్కెట్ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ఉత్పత్తులకు బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి ఆదాయాన్ని పెంచే దిశగా కృషి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,డీఆర్‌డీఏ పిడి చంద్రశేఖర్, అదనపు పీడి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# నాణ్యమైన విద్య ఎక్కడ..?

**చదువుల తల్లి ఒడి - విద్యార్థులకు ఒత్తిడి**

**అడ్వాన్స్ కోచింగ్ పేరుతో విద్యార్థులపై అదనపు భారం**

**కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడింది**

**అన్నట్టుగా ఉంది పాఠశాలల వ్యవహారం**




**జగిత్యాల మీడియా టుడే – జూన్ 10**

పోటీ ప్రపంచంలో విద్యార్థులను సమాజంలో ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన పాఠశాల యజమాన్యాల దారితప్పి పోటీని పక్కదారి పట్టిస్తున్నాయి..

మూడు దశాబ్దాల క్రితం విద్య అందించే పాఠశాలలు విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసాన్ని , క్రీడలను మరియు సంస్కారాన్ని అందించేవి..కానీ ఈరోజు పాఠశాలలు విద్యార్థి పాఠశాలకు వచ్చింది మొదలు ఇంటికి వెళ్లే వరకు మధ్యలో ఒక 45 నిమిషాలు భోజన విరామం మినహాయిస్తే చదువు చదువు అంటూ వారిని ఇతర వ్యాపాకాలకు దూరం చేస్తున్నారు..సూక్ష్మంగా పరిశీలించినట్లయితే చాలామంది పసి పిల్లలు తమ విలువైన బాల్యాన్ని విద్యా అనే కబంధహస్తాలకు బానిసలుగా వారికి తెలియకుండానే మారిపోతున్నారు..ఏ ఒక్క పాఠశాల కూడా విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో నైపుణ్యాన్ని కానీ మానసిక ఉల్లాసాన్ని కానీ అందించడం లేదు..పాఠశాల ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చిన విద్యార్థి తీవ్ర ఒత్తిడిలో ఉంటున్నారు..అయితే నిశ్శబ్దంగా ఉండడం లేదా ఇంట్లో వారు మాట్లాడితే ఒక్కసారిగా కోపానికి రావడం. ఎందుకంటే పాపం వారి పరిస్థితి అలాగే ఉంటుంది స్కూల్లో చదివి చదివి అలసిపోయిన పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత కనీసం ఇంటిదగ్గరైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేకుండా మళ్లీ ఫేర్ నోట్స్ అంటూ, హోంవర్క్ అంటూ ఆక్టివిటీస్ అంటూ విద్యార్థులకు కొత్త పరీక్షలు పెడుతున్నారు. .రానురాను విద్యార్థులను యంత్రాలుగా మార్చుతున్న ఈ పాఠశాలల తీరు ఇకనైనా మారి వారిని సమాజంలో ఉత్తములుగా తీర్చిదిద్దాలని జగిత్యాల జిల్లా ప్రజలు కోరుతున్నారు

# ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

**ఎమ్మెల్యే కాలే యాదయ్య - వర్షాకాల సన్నద్ధతపై వార్డు సభలో చర్చ**

**చేవెళ్ల జూన్ 10 (మీడియా టుడే)**



ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14, 15, 16, 17, 18వ వార్డుల వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం ద్వారా వనమహోత్సవాన్ని విజయవంతం చేయడం, ప్రజల భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, మంగలి కళ్యాణి యాదగిరి, అత్తెల్లి మనిషా అనంతరెడ్డి, కృష్ణా నాయక్, దేవల్ గారి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పడాల ప్రభాకర్, రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి, మల్గారి శ్రీకాంత్ రెడ్డి, కవాడి రాజవర్ధన్ రెడ్డి, పిసరి దామోదర్ రెడ్డి, వార్డు ప్రజలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, జూన్ 10 (మీడియా టుడే)-:** ప్రభుత్వ సబ్సిడీపై అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులు సబ్సిడీపై అందిస్తున్న జిలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు సబ్సిడీపై విత్తనాలు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం 50% సబ్సిడీ పోను 30 కేజీల జీలుగ విత్తనాల బ్యాగ్ ధర 2450 రూపాయలు అని, జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు భూమి జిరాక్స్ పత్రంతోపాటు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు. 30 కేజీల జీలుగ విత్తనాలు రెండున్నర ఎకరాలకు చల్లుకోవచ్చు అని తెలిపారు. రైతులు జిలుగులు వేయడం వల్ల నత్రజని వాడకం తగ్గుతుందని, రసాయన మందుల పిచికారి వాడకం కూడా తగ్గుతుందని తెలిపారు. పచ్చి రొట్టె భూమిలో కలియ దున్నడం వల్ల భూమిలోని పోషకాలు మెరుగుపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాల్సూర్, సీఈఓ కిరణ్, ఏఈఓ వెంకటరెడ్డి, ఉపేందర్, రైతులు ఎలక సంజీవరెడ్డి, మెడిసిన మెట్ల రాజశేఖర్, చిమట వీరబాబు, నక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తిలో వార్డు సభలు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 10**

కల్వకుర్తి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు కల్వకుర్తి మున్సిపాలిటీలోని పలు వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్19.20.21.22 వార్డులలో పర్యటించివారి సమస్యలను తెలుసుకున్నారు వార్డులలోని ప్రజలు పలు సమస్యల మీద దరఖాస్తు పేపర్లు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్ కౌన్సిలర్లు చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి మబ్బు రామరాజు కొల్లోజు రాజేష్ చిత్తారి ఎల్లమ్మ శీను కోడెల లలిత గణేష్ యాదవ్ ఎజాస్ మక్బుల్ మాజీ కౌన్సిలర్ నేరటి చిన్న నాయకులు సోఫి వెంకట్ రెడ్డి ఈశ్వర్ రేష్మ శివ రెహానా దున్న సురేష్ మున్సిపల్ అధికారులు వార్డుల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధిజూన్ 10**

నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ను పుష్పగుచ్చం ఇచ్చిశాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిసిన కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్.ఈ సందర్భంగాకల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించాలని కోరారు.

## స్పిన్‌మ్యాక్స్ కంపెనీలో గంజాయితో యువకుడు పట్టివేత



**చేవెళ్ల జూన్ 10 (మీడియా టుడే)**

చేవెళ్ల మండలం కందవాడ గ్రామ పరిధిలోని స్పిన్‌మ్యాక్స్ టైర్స్ కంపెనీ బారక్‌లో గంజాయి సేవిస్తున్న ఓ యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జూన్ 9న ఈగిల్ టీమ్ అందించిన విశ్వసనీయ సమాచారంతో నార్కోటిక్ డిటెక్షన్ డాగ్ (ఎన్‌డీడీ) బృందం, చేవెళ్ల పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఒడిశా రాష్ట్రానికి చెందిన ఉమాకాంత్ నాయక్ (24) అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని తనిఖీ చేయగా, అతని వద్ద నుంచి 0.94 గ్రాముల గంజాయి, 3.93 గ్రాముల అనుమానాస్పద మాదక పదార్థం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసుల ఆకస్మిక తనిఖీలతో ప్రాంతంలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై కట్టడి సాధించేందుకు చర్యలు మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు.

## పట్వారి తులసిని అభినందించిన రోటరీ సభ్యులు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 10 :**

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్వర్యంలో ఇటివలే మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఉత్తమ పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా పట్టణ సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ నీ రోటరీ క్లబ్ పిడిజి ఆర్ టి ఎన్ హనుమంత్ రెడ్డి అధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ వీరి సేవలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ కి గర్వకారణమని అన్నారు ఈ. కార్యక్రమంలో అధ్యక్షులు రాధాకృష్ణ, రాము, కాంతి గంగా రెడ్డి, విజయ సారథి, పుష్పకర్ రావు, లింగ గౌడ్, దాసరి సునీల్, గోపికృష్ణ పట్వారీ, రాస ఆనంద్, గోనె దామోదర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

గురువారం, జూన్ 11, 2026

## తెలంగాణ పబ్లిక్ స్కూల్లో కొనసాగుతున్న అడ్మిషన్ల పర్వం

**మర్కు క్ జూన్ 10 మీడియా టుడే**



మర్కుక్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు కార్పొరేట్ విద్యను అందించాలని లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మర్కు క్ ఇంచార్జ్ ఎంఈఓ ఉదయభాస్కర్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో నర్సరీ నుండి 8వ తరగతి వరకు ఈ సంవత్సరం ప్రారంభించబడింది. ఈ పాఠశాలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీస్ క్వార్టర్స్ ను వినియోగించుకోవడం జరుగుతుంది. ప్రస్తుతానికి ఒక్కొక్క తరగతికి 40 మంది విద్యార్థులను మాత్రమే తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున మరియు వ్యాయామ ఉపాధ్యాయులను కూడా సమకూర్చడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాల అడ్మిషన్లు ప్రారంభిం చడం జరిగింది. అడ్మిషన్ కావాలనుకునేవారు విద్యార్థి ఆధార్ కార్డు ఒక పాస్ ఫోటో తల్లిదండ్రుల ఆధార్ కార్డులు తీసుకొని రావాలన్నారు. శాశ్విత భవన నిర్మాణం కోసం ప్రభుత్వం 16 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈనెల 15వ తారీకు నుండి పాఠశాల ప్రారంభమవుతున్న సందర్భంగా ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని మర్కుక్ మండల ప్రజలను కోరారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

**15 లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన**

**పటాన్ చెరు ఎంఎల్ఎస్ పాయింట్ వే బ్రిడ్జి ప్రారంభం**

**అతి త్వరలో సంగారెడ్డి, జహీరాబాద్ నర్సాపూర్**

**లోనూ వే బ్రిడ్జిలు ఏర్పాటు**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 10 :**




రేషన్ డీలర్ల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. స్టాక్ పాయింట్లో ధాన్యం తూకం వేసే సమయంలో డీలర్లు నష్టపోవద్దన్న లక్ష్యంతో పటాన్ చెరు లోని ఎంఎల్ఎస్ పాయింట్ లో 15 లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటుచేసిన వే బ్రిడ్జి ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలతో సత్సంబంధాలు కలిగిన రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. స్టాక్ పాయింట్లలో వే బ్రిడ్జి లేకపోవడం మూలంగా ధాన్యం ధూపం వేసే సమయంలో ప్రతిసారి నష్టపోతున్నామని గతంలో రేషన్ డీలర

## సెన్సార్ బోర్డు సభ్యురాలిగా గీతం అధ్యాపకురాలు

**సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్**

**హైదరాబాద్ రీజియన్ లో నియామకం**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 10 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ను, భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీ.బీ.ఎఫ్.సీ), హైదరాబాదు రీజియన్ సలహా మండలి సభ్యురాలిగా నియమించింది. సీ.బీ.ఎఫ్.సీ., హైదరాబాదు ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గౌలికర్ జారీచేసిన అధికారిక ప్రకటన ప్రకారం, డాక్టర్ మైథిలి మూడేళ్ల కాలానికి లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు, ఏది ముందు అయితే అది, సలహా మండలిలో సేవలందిస్తారు. డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ఒక ప్రఖ్యాత ప్రదర్శన కళాకారిణి, విద్యావేత్త, పరిశోధకురాలు. ఆమె రెండు దశాబ్దాలకు పైగా భారతీయ శాస్త్రీయ నృత్యానికి, ముఖ్యంగా మోహినియాట్టానికి అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్), దూరదర్శన్- రెండింటిలోనూ ప్యానెల్ సభ్యురాలిగా ఉన్న ఆమె, తన కళా నైపుణ్యానికి, పాండిత్యపరమైన కృషికి విస్తృత గుర్తింపు పొందారు. ఆమె విశి

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

**ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి**

**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 10 :**



104 సర్వీసెస్ ఉద్యోగులు సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలో 104 సర్వీసెస్ ఉద్యోగులు ఎమ్మెల్సీని కలిసి వారి సమస్యలపై వినతి పత్రం అందించారు. ఉద్యోగ భద్రత, వేతనాలు మరియు ఇతర దీర్ఘకాలిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు కోరారు. దీనిపై ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ... ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందిస్తున్న 104 ఉద్యోగుల సమస్యలు న్యాయమైనవని పేర్కొన్నారు. డీఎంఈ పరిధిలో పని చేస్తున్న 104 ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ లకు 14 నెలలుగా జీతాలు అందడం లేదన్నారు. ఈ విషయాలను ఖచ్చితంగా సీఎం, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శివరాజ్, వెంకట్ రెడ్డి, కల్పన, వినోద, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించండి

**నీలం మధు ముదిరాజ్ - దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపించండి**

**మంత్రి వివేక్ కు ఘన స్వాగతం పలికి, వినతి పత్రం ఇచ్చిన ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు**



**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 10 :**
పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ ని ప్రత్యేకంగా పరిగణించి నిధులు కేటాయించాలి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశానికి హాజరైన జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామిని ఇస్నాపూర్ చౌరస్తాలో కలసి ఘనస్వాగతం పలికి నిధులు, పలు సమస్యలపై ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన నీలం,ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ పరిధిలో గల 329 కాలనీ, ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీ లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని ఆ కాలనీలో అంతర్గత రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కరెంట్ పోల్స్, త్రాగునీరు, ఇంటి నెంబర్లు మరియు కరెంట్ మీటర్లు, వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు, అలాగే నేషనల్ హైవే నుండి లక్డారం- బ్యాతోల్ - రుద్రారం - ఏర్ధనూర్ వరకు రోడ్డు, ఇరు వైపులా ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయాలని మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన 15 కోట్ల నిధుల పనులు ఇప్పటికే ప్రారంభం అయినట్టు మంత్రి కి ఆయన వివరించారు. అలాగే మరికొన్ని నిధులు కేటాయించాలని మంత్రిని కోరినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు నారాయణదాసు, మన్నే రాఘవేందర్, వెంకటేష్ నాయక్, అల్లం గారి నర్సింహారెడ్డి, సంగన్న గారి గోపాల్, మంజలి దస్తగిరి, మణికంఠ, నాయకులు వల్లపు వెంకటేష్, మురళి, మహేష్, అనిల్, ప్రవీణ్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్ గ్యాస్, నిత్యవసర ధరలు తగ్గించాలి

**సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ డిమాండ్**




**తొర్రూర్, జూన్10 (మీడియా టుడే)**
కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచినందున దానికి నిరసనగా సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన ధరలను వెంటనే తగ్గించాలనే నినాదంతో ధర్నా కు బయలుదేరిన తొర్రూర్ సిపిఐ నాయకులు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బంధు మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత మరొక మాట అమలు చేస్తూ ఎన్నికల హామీలను విస్మరించి దేశం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ఆదానీ, అంబానీలకు కట్టబెట్టి దేశ సంపధను లూటీ చేస్తుంది అన్నారు, అందులో భాగంగా అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు ఏమాత్రం పెరుగక పోయినా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఒకే నెలలో మూడు సార్లు పెంచితే ధాని మూలాన మార్కెట్ లో ప్రతీ వస్తువు ధర పెరిగి బడుగు, బలహీన వర్గాల ప్రజలు కొనలేని పరస్తితులు ఉన్నందున పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, డిమాండ్ చేసారు, అలాగే పెంచిన ఎరువులు,పురుగు మందులు, విత్తనాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శిలు పేరబోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, నాయకులు మంగళ పెళ్లి చంద్రయ్య, యాకయ్య, పసుల యాకయ్య, నలగంటి వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# గద్వాల న్యాయవాదుల ఉద్యమం ఉధృతం

**ఏడో రోజుకు చేరిన కోర్టు స్థల పోరాటం - జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినతిపత్రం**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 10)**
గద్వాల జిల్లా కోర్టు నిర్మాణాన్ని అనంతపురం గుట్టల వద్ద కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండే గద్వాల పట్టణంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాల న్యాయవాదుల సంఘం చేపట్టిన రోజువారీ నిరసన కార్యక్రమాలు బుధవారం పదో రోజుకు చేరుకున్నాయి. ఈనెల 4వ తేదీ నుండి కోర్టు బైకాట్ కార్యక్రమంతో నిరసనలు ప్రారంభమైన విషయం తెలిసిందే ఉద్యమంలో భాగంగా న్యాయవాదులు స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, ఆయనకు నివాళులర్పించారు. అనంతరం కోర్టు ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహిస్తూ గుట్టలు వద్దు గద్వాలే ముద్దు అని నినాదాలు చేశారు గద్వాలలోనే జిల్లా కోర్టు వెళ్లేది లేదు.. గుట్టలకు వెళ్లేది లేదు. అవినీతి కోసం సామాన్యులను గుట్టలకు పంపవద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య మాజీ డైరెక్టర్ పోతుల జానార్ధన్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కె. మోహన్ రావు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కట్టలు, రచ్చబండలు అనాదిగా గ్రామం మధ్యలో ఉంటూ సమస్యలను పరిష్కరించేవన్నారు. ఇప్పుడు అదే తరహాలో న్యాయస్థానాలు పట్టణం మధ్యలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.



జనావాసాలకు దూరంగా ఉన్న ప్రాంతానికి జిల్లా కోర్టును తరలిస్తే సామాన్య ప్రజలు, మహిళలు, వృద్ధులు, న్యాయవాదులు కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఈ సమస్యను పరిశీలించి, అందరికీ అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వెంకటేశ్వర్లు తోపాటు పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వెనక్కి తగ్గబోమని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# రోడ్డు భద్రత అవగాహన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 10**
:భువనగిరి నియోజకవర్గంలోని పోచంపల్లి మండలం దేశముఖి గ్రామంలో రోడ్డు భద్రతపై నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు .ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడటంకంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంఎంతో ముఖ్యమని తెలియజేసారు. రాష్ట్రంలో,దేశంలో జరుగు తున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం కారణంగానే జరుగుతున్నాయి. ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ కేవలం జరిమానాల నుంచి తప్పించుకోవడానికి కాదు, ప్రాణ రక్షణ కోసం ఉపయోగించాల్సిన భద్రతా కవచం. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడడం లేదా ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతోంది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తీవ్ర విషాదాన్ని ఎదుర్కొంటున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ను పూర్తిగా నివారించాలి. ట్రాఫిక్ నిబంధనలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదు,వారి ప్రాణాలను కాపాడటానికి రూపొందించబడ్డాయి. యువత రోడ్డు భద్రత విషయంలో ఆదర్శంగా నిలిచి సమాజానికి మంచి సందేశాన్ని ఇవ్వాలని కోరారు. ప్రతి కుటుంబం తమ ఇంటి సభ్యులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే అభిలాష బిష్ట్ స్థానిక యువకులకు హెల్మెట్లను పంపిణీ చేసి రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను అభినందించారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, ఆర్డీవో సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక సర్పంచ్,ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో నెం.74 ఆధారంగా క్రీడా విభాగంలో జీవో నెం. 5 ప్రకారం పారా క్రీడాకారులకు 2% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్



**చివ్వెంల జూన్ 10 (మీడియా టుడే)–:** చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారత వికలాంగుల అధ్యక్షుడు గిద్దె రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ 74 ఆధారంగా క్రీడా విభాగంలో జీవో నెంబర్ 5 ప్రకారం పారా క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్ కల్పించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా పారా క్రీడాకారులకు రిజర్వేషన్ కల్పించకుండా పారా క్రీడాకారులకు సంబంధించిన జీవోల అమలులో తీవ్ర జాప్యం చేస్తుందని ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ఉన్న హైకోర్టు ఆదేశాల ప్రకారం పారా క్రీడాకారులకు సంబంధించిన జీవోలను అమలు చేసి పారా క్రీడాకారులకు దక్కాల్సిన 2% రిజర్వేషన్లు కల్పించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో జీవోలు అమలు కాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్న గిద్దె రాజేష్ పారా క్రీడాకారులకు సంబంధించిన జీవోలను సమర్థవంతంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన ప్రతిభావంతులైన దివ్యాంగ క్రీడాకారులు ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని అందుకు ఉదాహరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఏఈఈ ఉద్యోగ నోటిఫికేషన్‌లో పారా క్రీడాకారుల కోటాను విస్మరించడం వల్ల వారికి తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఆ నోటిఫికేషన్లను నిలిపివేసి నిబంధనల ప్రకారం పారా క్రీడాకారులకు రిజర్వేషన్లు కల్పించాలని అదేవిధంగా పారిస్ పారాలింపిక్స్‌లో పతకం సాధించిన అర్జున అవార్డు గ్రహీత జీవాంజి దీప్తికి ముఖ్యమంత్రి ప్రకటించిన గ్రూప్–2 ఉద్యోగం మరియు ఇంటి స్థలం కేటాయింపు ప్రక్రియ రెండేళ్లు గడిచినా పూర్తి కాకపోవడం విచారకరమని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవాంజి దీప్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల క్రితం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టీజీపీఎస్సీ (ం+ూాజ) గ్రూప్–1 నియామకాల్లో పారా క్రీడాకారులు నష్టపోయారని, వెంటనే ఈ విషయంపై ముఖ్యమంత్రి స్పందించి నిలిపివేయబడిన ఒక పోస్టును దివ్యాంగ క్రీడాకారులకు కేటాయించి న్యాయం చేయాలని కోరిన గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పందించి జీవో నెం. 74ను సమర్థవంతంగా అమలు చేయాలని, లేని పక్షంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని గిద్దె రాజేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మున్నా మధు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో బాగుండాలని భారతీయ జనతా పార్టీ ప్రత్యేక పూజలు

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10** : భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ భారతదేశ చరిత్రలోనే అత్యధిక రోజులు (4399) భారతదేశానికి సేవలందించిన ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోతున్న సందర్భంగా మరియు దేశానికి అహర్నిశలు సేవలందిస్తూ వరుసగా 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా విజయవంతంగా పాలన సాగిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో మరియు దేశాభివృద్ధి కోసం రామోజీపేట గ్రామంలోని శ్రీ సీతరామచంద్రుల దేవాలయం లో పూజలు , అర్చన కార్యక్రమం చేయడం జరిగింది. భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే దిశగా మోడీ గారి నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆభగవంతున్ని ప్రార్థించారు. సేవే లక్ష్యంగా 12 ఏళ్ల సుపరిపాలన అందించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ విజయవంతమైన పాలన కొనసాగాలని మోడీ గారి నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత మరియు ప్రపంచ గౌరవం వైపు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, మండలం ఉపా ధ్యక్షులు కూనబోయిన బాలరాజు మండల ప్రధాన కార్యదర్శి కారిక నవీన్ గూడెపుపల్లి సర్పంచ్ గుడెల్లి స్వప్న భాస్కర్, రామోజీపేట మాజీ సర్పంచ్ పెండ్యాల మేఘవ్వ, సీనియర్ నాయకులు అమ్ముల అశోక్ మండల కార్యవర్గ సభ్యులు పలమూరు రవి, దండ్ల సురేష్ కార్యకర్తలు రేగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# దేశాభివృద్ధికి జనాభా గణన దోహదపడుతుంది



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి( జూన్ 10 )** జనాభా గణన దేశాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, ఇందులో భాగంగానే ప్రస్తుతం ఇండ్ల గణన చేపట్టినట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. మల్దకల్ మండలం నేతివానిపల్లె గ్రామంలో జరిగిన ప్రత్యేక గ్రామ సభకు అదనపు కలెక్టర్ హాజరై ప్రసంగించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా నాలుగు రకాల వ్యర్థల విభజన గురించి వివరించారు వ్యవసాయ, ఉద్యానవన శాఖల పథకాల గురించి రైతులకు కూలంకషంగా తెలియజేశారు.ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల సహకారం అందిస్తుందన్నారు.వర్షకాలంలో మంచినీటి నిర్వహణ గురించి వివరించి, వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంతో ఉపాధి లేని వారికి పని దినాలు కల్పించి కూలీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జయశంకర్ బడిబాట కార్యక్రమంతో పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యలతోపాటు ఇతర అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన సమస్యలను పరిష్కరించడంలో తన శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసభ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ మునినాయక్, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు, వివిధ శాఖల నుంచి అధికారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

### -లైసెన్స్ లేని విత్తనాల షాపులపై చర్యలు తీసుకోవాలి - సిపిఎం డిమాండ్

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 10** :లైసెన్స్ లేకుండా విత్తనాల విక్రయాలు చేపడుతున్న షాపులపై వెంటనే చర్యలు తీసుకొని నకిలీ విత్తనాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం మండల కమిటీ సభ్యుల- శాఖ కార్యదర్శుల ప్రజా సంఘాల మండల అధ్యక్ష కార్యదర్శులు సమావేశం సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న బాలరాజు రాజయ్య స్వామీలు మాట్లాడుతూ గత పంటలో నకిలీ విత్తనాల వల్ల రైతులు పెద్ద ఎత్తున దాన్యంలో తాలువచ్చి మోసపోవడంతో పాటు నష్టపోయారని పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విత్తనాల షాప్ ల వల్ల రైతులకు ఈ పరిస్థితి వస్తుందని లైసెన్సు లేని షాపులపై వెంటనే తహసిల్దార్ మరియు ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, అనేక విత్తనాల షాపుల్లో నకిలీ విత్తనాలను తీసుకొచ్చి రైతులను మోసం చేస్తున్న వారిపై తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రస్తుత సీజన్ కు రైతులకు పురుగు మందులు మరియు సరిపడా ఎరువు లను ప్రభుత్వం అందు బాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీలో




అందే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి గణపతి రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కల్కూరి ముత్యాలు, రామచందర్, దుబ్బ లింగం,కవిడే సురేష్, బూడిద మనమ్మ,నాయకులు దొడ్డి,బిక్షపతి, కొండూరు సత్తయ్య,చేగురి నగేష్,కొమ్ము స్వామి, ఎటెల్లినరసింహ,వేముల అమరేందర్, ధ్యానబోయిన యాదగిరి, రుద్రపల్లి లింగయ్య,దండు వేణు,తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ కొనసాగాలంటే ముఖ గుర్తింపు తప్పనిసరి

### - ఈ నెల 15లోపు పూర్తి చేయాలి

### లేనిపక్షంలో పెన్షన్ సేవలకు అంతరాయం

**ఉప్పల్, జూన్ 10(మీడియా టుడే ప్రతినిధి):** చేయూత పెన్షన్ లబ్ధిదారులు తప్పనిసరిగా ముఖ చిత్ర గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఉప్పల్ సర్కిల్ అధికారులు సూచించారు. పెన్షన్ సేవలు నిరంతరంగా కొనసాగేందుకు లబ్ధిదారులు ఉప్పల్ సర్కిల్ కార్యాలయం లేదా తమ పరిధిలోని వార్డు కార్యాలయాన్ని సంప్రదించి ముఖ చిత్ర గుర్తింపు పూర్తి చేసుకోవాలని తెలిపారు.ముఖ చిత్ర గుర్తింపు ప్రక్రియను జూన్ 15, 2026లోపు పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులు వెల్లడించారు.

నిర్ణీత గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేయని లబ్ధిదారులకు పెన్షన్ సేవల్లో అంతరాయం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు

చేయూత పెన్షన్ పొందుతున్న ప్రతి ఒక్కరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి ముఖ చిత్ర గుర్తింపు పూర్తి చేసుకోవాలని అధికారులు కోరారు.

# మల్లంపల్లి మండలంలో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు త్వరగా ఏర్పాటు చేయాలి: సాధన సమితి



**జేడీ మల్లంపల్లి, జూన్ 10 (మీడియా టుడే** మల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన గ్రామసభలో మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు పాల్గొని, పంచాయతీ పాలకవర్గానికి వినతిపత్రాన్ని అందజేసి మండల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వ కార్యాలయాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని వారు కోరారు. ముఖ్యంగా ప్రజల సౌకర్యార్థం అనువైన, విశాలమైన స్థలాల్లో ప్రభుత్వ ఆసుపత్రి, 108 అంబులెన్స్ సేవలు, పోలీస్ స్టేషన్, బస్టాండ్, గ్రంథాలయం మరియు ఇతర ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామరావు, కార్యదర్శి మరియు పాలకవర్గ సభ్యులు సానుకూలంగా స్పందించి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తగిన నిర్ణయాలు తీసుకోవాలని మండల సాధన సమితి నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, మేరుగు రాజు, ఒన్నాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యనికి రెండు మూగజీవలు భలి



**అనంతగిరి జూన్ 10 మీడియా టుడే –:** కోదాడ నియోజకవర్గ పరిధిలోని రామిరెడ్డి పాలెం శివారులో గల కాటమయ్య గుడి దెగ్గర వ్యవసాయా మోటర్లకు ఉపయోగించే ట్రాన్స్ పార్మర్ దెగ్గర కరెంట్ వైర్లు తెగి పడడంతో అన్యం పుణ్యం తెలియని ముగా జీవాల ప్రాణాలు గాలిలో కలిశాయి వ్యవసాయనికి ఉపేయోగించే కరెంట్ ట్రాన్స్ పార్మర్ వ్యవసాయ పనులు ముగిసి మూడు నెలలు కావొస్తున్న కనిషం పొలాల్లో వున్నా కరెంట్ ట్రాన్స్ పార్మర్ బంద్ చెయ్యాలనే ఆలోచన లేకపోవడం కరెంట్ అధికారుల నిర్లక్ష్యం ఎంతలా కనిపిస్తుం దాంటే చనిపోయిన ఆ రెండు మూగజీవలే నిలువెత్తు సాక్ష్యం జిల్లా స్థాయి అధికారులేమో వ్యవసాయ పనులు ముగియగానే కరెంట్ మోటార్లు బంద్ చెయ్యాలి కరెంట్ వైర్లు తీసి జాగ్రత్తగా ఉండాలి అంటూ వ్యవసాయం చేసే రైతులకు సలహాలు సూచనలు జిల్లా స్థాయి అధికారులు ఇస్తుంటే గ్రామ స్థాయి కరెంట్ అధికారులు మాత్రం నిమ్మకు నిరీక్కినట్టు వ్యవహాయిస్తున్నారంటు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఏఘటనకు కేవలం విధ్యుత్ అధికారుల నిర్లక్షమేనని ఆ సంబంధిత అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటు గ్రామ ప్రజలు కోరుతున్నారు,

# భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10**



భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ...ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోతుండటం, పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు పెరుగుతుండటం, వాహనాలు మరియు పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. దీనివల్ల వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమయానికి వర్షాలు కురవకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిణామాలు ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు విస్తృత స్థాయిలో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ద్వారా రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు రవి, మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్,ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

### కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు లక్ష్మీనారాయణ




**మంథని, జూన్ 10 (మీడియా టుడే):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యా లభిస్తుందని మంథని డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళాశాల లో జూన్ 6 నుండి జూన్ 12 వరకు చేపడుతున్న ప్రవేశాల నమోదు కార్యక్రమం ఎన్విరాన్మెంట్ డ్రైవ్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రస్తుతం మంథని కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు తమ గ్రామాలలో ఇంటర్ పూర్తి అయిన విద్యార్థిని ,విద్యార్థులను మన కళాశాలలో చేరే విధంగా వారితో మాట్లాడాలని ఆయన కోరారు. నాణ్యమైన విద్యకు ప్రభుత్వ కళాశాలలే చిరునామాలుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల దోస్తు కోఆర్డినేటర్ కర్నాటి కృష్ణ , చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ , బోధనేతర సిబ్బంది సుధాకర్ , రాజు, దుర్గరాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా సంక్షేమ పథకాలు అమలు**

**-మున్నేరు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం**

**-పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి**

**-స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల నాణ్యతను పర్యవేక్షించాలి**

**-3.05 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.బుధవారం ఖమ్మం నగరంలోని ఎఫ్‌సీఐ గోదాం నుంచి బైపాస్ రోడ్డు వరకు రూ.3 కోట్ల 5 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, పేద విద్యార్థుల కోసం యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఇంట్లో కూడా అన్ని పనులను ఒకేసారి చేయలేమని, అదే విధంగా ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు కొత్త ఇళ్ల మంజూరుకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు.గతంలో మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా జరిగేదని, ప్రస్తుతం ప్రతిరోజూ తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్నేరు వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టామని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించి పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, రోడ్లు, డ్రెయిన్ల నాణ్యతపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే ప్రజల ఆదాయం ఆసుపత్రులకే వెచ్చించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలో ఖమ్మం నగరం లోనూ వేగంగా అభివృద్ధి జరుగుతోందని, రోడ్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణంతో వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు.సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూలి ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. మున్నేరు వరదల నేపథ్యంలో రూ.600 కోట్లతో రిటైనింగ్ వాల్ ప్రాజెక్టుకు మంత్రి కృషి చేశారని, పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును హైదరాబాద్ కేబీఆర్ పార్కు తరహాలో అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నా యని తెలిపారు. నగర సుందరీకరణ, పచ్చదనం పెంపుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ప్రతి డివిజన్‌లో మెరుగైన రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌళిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ– ప్రజా పాలనలో గత రెండున్నర సంవత్సరాలుగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన అందించి ఆదాయ వనరులు కల్పిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి డివిజన్‌లో మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి విధానం ఎరువుల నియంత్రణ పాటించాలి

**పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఉన్నత చదువులు చదివించాలి**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**

**ప్రతి ఒక్కరూ ఐదు చెట్లు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జయన్న తిరుమలాపూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 10 ( సి రమేష్ రెడ్డి)**
రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ఎరువులను కూడా మోతాదుకు మించి వాడకుండా నేలలను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పంట మార్పిడి, ఎరువుల వాడకం, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రణాళిక అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి గ్రామసభ తిరుమలపురం గ్రామంలోనే నిర్వహించడం జరిగింది, చివరి గ్రామ సభను కూడా మన గ్రామంలోనే నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇటీవల రెండు రోజులు పాలమూరు జిల్లాలో పర్యటించి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. నీటిని అందించడం ద్వారా గ్రామాలను సస్యశ్యామల చేయవచ్చని ఉద్దేశంతో సీఎం చేస్తున్నారన్నారు. కాబట్టి రైతులు వ్యవసాయ రంగంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబిం చాలని, ఎరువులను కూడా మోతాదుకు మించి వాడకుండా నేలలను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించు కోవాలన్నారు. ఎరువులు అత్యధికంగా వినియోగించడం వల్ల భూములలో సారవంతం తగ్గి భవిష్యత్తులో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి ఎరువులు మోతాదుకు మించి వినియోగించకుండా జాగ్రత్త పడాలి అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం కోసం ప్రతి ఒక్కరూ 5 చెట్లు నాటాలని సూచించారు. అంతేకాకుండా చెట్లను నరికి వేయడం కూడా ఆపాలని సూచించారు. కరెంటు, నీటిని వృధా చేయకుండా జాగ్రత్త పడాలని సూచి ంచారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాల్లో మద్యపాన నిషేధాన్ని అమలు పరచాలని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ వంటి నూతన కోర్సులను అందుబాటులోకి వచ్చిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి గ్రామసభ తిరుమలపురం గ్రామంలోనే నిర్వహించడం జరిగింది, చివరి గ్రామ సభను కూడా గ్రామంలోనే నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధి హామీ కింద గ్రామస్థులు అందరూ తమ ఇళ్ల వద్ద పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సదుపాయాలు కలుగుతాయి అన్నారు. అదేవిధంగా గ్రామంలో గత ఐదేళ్ల వ్యవధిలో 18 ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు వ్యక్తులు ఎవరైనా మరణిస్తే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని రూ. 20 వేల లబ్ధి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుందని ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని సూచించారు. అమ్మాయిలకు బాల్యవివాహాలు చేయకు ండా ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చాయని కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందించనుందని తెలిపారు. అందరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. రైతులు పంటమార్పిడి విధానాలు అవాలంబి ంచాలని సూచించారు. సన్న రకం వరిని వేయడానికి మొగ్గు చూపించాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణపైన కూడా అవగాహనా కలిగి ఉండా లన్నారు.ఈ సందర్భంగా తిరుమలాపూర్ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. గ్రామసభలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.కార్యక్రమం లో సర్పంచ్ జ్యోతి గోపాల్, నాయకులు యాదయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారి మూజహిద్, మండల స్థాయి అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం




**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 10:**
ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం లభించాలనేఆ సంకల్పం తో నే ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలోవివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామ సభ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజా భాగస్వామ్యం అందించాలని కోరారు. పథకాలు విడతల వారిగా అర్హులకు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శంకర్ నాయక్, వివిధ శాఖల అధికారులు , వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# జొన్నల ప్రతి గింజను కొనుగోలు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్, జూన్ 10:**
రైతులు పండించిన జొన్న పంటను చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో నెలల తరబడి జొన్నలు నిల్వ ఉండడం, సంచుల కొరత, లారీల సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతుల పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిరాశపరిచిందని విమర్శించారు .రైతులు కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకొచ్చి నెలలు గడుస్తున్నా కొనుగోళ్లు పూర్తి చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో సంచుల కొరత ఉండగా అధికార పార్టీ నాయకుల ప్రాంతాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించిన భూపాల్ రెడ్డి, రైతుల మధ్య రాజకీయాలు చేయడం సరికాదన్నారు. రైతు ఏ పార్టీకి చెందినవాడన్నది కాకుండా అతని కష్టాన్ని గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎకరాకు 10 క్వింటాళ్ల పరిమితి విధించడం రైతులను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి, గిట్టుబాటు ధరతో పాటు ప్రకటించిన బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.లేకపోతే రైతుల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి ఇంటికి వచ్చిన వ్యక్తి మృతి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 10 :**
ఆర్మూర్ పట్టణం జూన్ 9వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు అంకాపూర్ గ్రామంలోని ముఖాంబిక హోటల్లో పనిచేసే అన్న బోయిన సునీల్ అనే వ్యక్తి మద్యం త్రాగి ఇంటికి వచ్చి ఆతర్వాత లేచి తన బెడ్ రూమ్ లో పడుకోగా రాత్రి 7 గంటలకు అన్నం తినటానికి తన భార్య జ్యోతి నిద్ర లేపగ ఎంత పిలిచిన లేవక పోయేసరికి ఆర్ఎంపీ డాక్టర్ అజయ్ ని పిలిపించి చూపించగా తన భర్త హార్ట్ ఎటాక్ వలన గాని మరి ఇతర కారణాల వలన గాని చనిపోయి ఉంటాడని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు పరిచి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీస్ అధికారులు తెలిపారు.

# రక్షకులే భక్షకులు

**- కాంసానిపల్లిలో భూ కబ్జాలు**

**- సబ్‌స్టేషన్ కోసం ఏర్పాటు చేసిన భూమిని అక్రమంగా దున్నారని గ్రామస్తుల ఆందోళన**

**- పార్టీలకతీతంగా తహసీల్దార్‌కు వినతి**




**మీడియా టుడే జూన్ 10 అచ్చంపేట:**
కంచె చేను మేసినట్లుగా ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధే యధేచ్ఛగా భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్పంచు పదవిని అడ్డు పెట్టుకుని కుటుంబ సభ్యులు దర్జాగా ప్రభుత్వ భూములనే దున్నేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేక్కడో జరిగిన, జరుగుతున్న తతంగం కాదండోయ్. సీఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో కాంగ్రెస్ సర్పంచు, కుటుంబ సభ్యులు చేస్తున్న ఆగడాలు. వివరాల్లో వెళితే నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం కాంసానిపల్లి గ్రామంలో గ్రామకంఠం ప్రభుత్వ భూమిలో మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్ స్థలంలో అక్రమంగా గ్రామ సర్పంచు కుటుంబ సభ్యులు దున్నడం జరిగింది. గ్రామ భూమి సర్వే నెంబర్ 147 లో గల 1.10 లో గల భూమిని గతంలో విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం రెవెన్యూ అధికారులు కేటాయించారు. కాగా ఇటీవలి కాలంలో గ్రామ సర్పంచుగా ఎన్నికైన సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు, చీమర్ల తిరుపతయ్య, చీమర్ల శ్రీనివాసులు, చీమర్ల యాదయ్యలు అక్రమంగా ఆ భూమిని దున్నారని గ్రామస్తులు ఆరోపిస్తూ మంగళవారం మండల తహసీల్దార్, ఇతర అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో అట్టి భూమిని విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం కేటాయిస్తే విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని అడ్డుకుని ఈ విధంగా చేయడం తగదని గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం గతంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బల్మూర్ మండలంలోని గట్టుతుమ్మెన్‌లో ఆయా గ్రామాల్లో మంజూరైన సబ్‌స్టేషన్ల కోసం వర్చువల్‌గా ప్రారంభించారన్నారు. ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టిలో కాంసానిపల్లి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైనట్లు అధికారికంగా ఉన్నా... ఇటీవలి కాలంలో ఎన్నికైన గ్రామ సర్పంచు, వారి కుటుంబ సభ్యులు బరి తెగించి ప్రభుత్వ భూమిని దున్నడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రక్షించే వారే భక్షకులుగా మారితే ఎలాగని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన స్థలాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం సహకరించాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ సభ్యుడు కట్ట శేఖర్‌రెడ్డి, కాంసానిపల్లి తండా సర్పంచ్ కాట్రావత్ వాల్య నాయక్, నాయకుడు కొట్టె శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ చింతల నాగరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెల్టూరి రామకృష్ణ, గ్రామ యువ నాయకులు మర్యాద లక్ష్మీ నరసింహారెడ్డి, బయ్య నరేష్, మాచర్ల చంద్రు, ఎల్లయ్య, కాట్రవత్తు లచ్చు, గ్రామ ప్రజలు గజ్జ శైలు, బొల్లు మల్లయ్య, మూడవత్ రెడ్యా నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బ్రతికి ఉన్న మహిళను చనిపోయినట్టుగా చూపించి భూమి కాజేయాలన్న కుట్ర బట్టబయలు..!

## ప్రజావాణిలో ఫిర్యాదు -- విచారణకు ఆర్డీఓ ఆదేశాలు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 10:**



నల్లగొండ జిల్లా శాలి గౌరారం మండలం ఇటుకులపాడు గ్రామానికి చెందిన గందం జ్యోతి భర్త అశోక్ తనకు పూర్వీకుల ఆస్తిలో రావలసిన మూడు ఎకరాల 10 గుంటల భూమిని అక్రమంగా కాజేయడానికి జరిగిన భారీ కుట్రపై న్యాయం కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు వివరాల ప్రకారం, తాను బ్రతికి ఉండగానే చనిపోయినట్టుగా తప్పుడు పత్రాలు, ఫ్యామిలీ సర్టిఫికెట్ సృష్టించి, తన అన్న అయిన బొడ్డు విజయ్ (తండ్రి వీరమల్లు) కొందరు అధికారులతో కుమ్మక్కై అక్రమ పట్టా పొందినట్లు ఆరోపించారు. తనకు చట్టబద్ధంగా రావలసిన వాటా భూమిని దోచుకునేందుకు ఈ కుట్ర జరిగిందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు గందం జ్యోతి ప్రజావాణి ఫిర్యాదు నంబర్:ప్రా.ఎ-దీ 172/2026, తేదీ: 04-06-2026 ద్వారా జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదును పరిశీలించిన నల్లగొండ జిల్లా ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి గారు విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శాలి గౌరారం తహసీల్దార్ (ఎంఆర్వో)కు ఆదేశాలు జారీ చేశారు.ప్రశ్నలు మాత్రం మిగిలే ఉన్నాయి..:ఒక మహిళ బ్రతికి ఉండగానే ఆమెను ప్రభుత్వ రికార్డుల్లో చనిపోయినట్టుగా చూపించేంత ధైర్యం ఎవరిచ్చారు? తప్పుడు ధ్రువపత్రాలు ఎలా జారీ అయ్యాయి? అక్రమ పట్టా పొందడానికి ఎవరు సహకరించారు? ప్రభుత్వ భూముల రికార్డులను తమ ఇష్టానుసారం మార్చుకునే మాఫియాలకు అధికార యంత్రాంగంలో అండదండలు ఉన్నాయా? ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై, వాటికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే గందం జ్యోతికి చట్టబద్ధంగా రావలసిన భూమిని అప్పగించి న్యాయం చేయాలని కోరుతున్నారు

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

## - ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

### వ్యవసాయ శాఖ అధికారి బాబురావు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 10(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వ్యవసాయ కార్యకలాపాలను జాగ్రత్తగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం పంపిణీలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ పంటల ఎంపిక చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం లేదా వర్షాలలో అంతరాలు ఏర్పడే పరిస్థితులు నెలకొనవచ్చని, అందువల్ల భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తాలని సూచించారు. తేమ లేకుండా విత్తనాలు వేయడం వల్ల మొలక శాతం తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.వర్షాల ఆలస్యం లేదా తక్కువ వర్షపాతం పరిస్థితులు కొనసాగితే తక్కువ కాల వ్యవధిలో పూర్తయ్యే, తక్కువ నీటి అవసరం ఉన్న కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, కొర్రలు, సామలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు.అలాగే ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, విత్తన శుద్ధి చేపట్టడంతో పాటు పొలాల్లో తేమ సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రాలు, వాతావరణ శాఖ సూచనలను అనుసరిస్తూ పంటల సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు పేర్కొన్నారు.

# నారాయణఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జూన్ 10:**



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 5వ వార్డులో నిర్వహించిన “99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు .పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. లింకు రోడ్లను అనుసంధానించే రింగ్ రోడ్డు, బైపాస్ రోడ్డు నిర్మాణాలతో పాటు మంగళ్‌పేట్ నుంచి శివాజీ చౌక్ వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన మార్కింగ్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, ఆధునిక రహదారులు, అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మున్సిపల్ పరిధిలో అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు పరిశుభ్రత పాటించాలని సూచించారు. తడి, పొడి చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని కోరారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్‌కుమార్ షెట్కర్, కమిషనర్ ప్రశాంతి, ఎస్సై శ్రీశైలం, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2027 వరకు ప్రాజెక్టు మరమ్మతులు పూర్తిచేసి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది

## రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 10 :**
**2027** వరకు ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేసి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణకై జరుగుతున్న సాంకేతిక పరీక్షల పనులను పరిశీలించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ 2014 కంటే ముందే కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 38వేల కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే దాదాపు 11 వేల కోట్ల రూపాయల పనులు పూర్తి కాగా దాదాపు 30 శాతం పని జరిగిందని తెలిపారు.2014 తరువాత ఏర్పడిన ప్రభుత్వం కావాలనే ప్రాజెక్టు డిజైన్ మార్పు చేసి మేడిగడ్డ ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు తెలిపారు.16.50 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించేచేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు కావాలనే గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం వల్ల ఇబ్బంది కలిగిందని,తప్పుడు నిర్ణయాలతో ప్రాజెక్టుకు కాలయాపన చేశారని తెలిపారు. దాదాపు 1,45,000 కోట్లతో మేడిగడ్డ బ్యారేజీ పనులు చేపట్టారని బ్యారేజీ లోపభూయిష్టమైన నిర్మాణం వల్ల కుంగుడం జరిగిందని తెలిపారు.ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను లోతుగా విశ్లేషణ చేసేందుకు సీడబ్ల్యూసీ, ఎన్డిఎస్ఏ వంటి ప్రతిష్టాత్మకమైన అనుభవం కలిగిన సంస్థలచే పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.లోప భూయిష్టంగా నిర్మాణం ఉందని అంచనాలు తయారు చేశారని సాంకేతికంగా అత్యంత పకడ్బందీ పరీక్షలునిర్వహించి ప్రాజెక్టు వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎలాంటి రాజకీయ దురుద్దేశ్యం లేదని తెలిపారు.అన్నారం,సుందిదళ్ల బ్యారేజీ మరమ్మతులు పనులు చేపట్టినట్లు తెలిపారు. పునరుద్ధరణ పనులు చేయడానికి డిసైడ్ అండ్ డిజైన్ కన్సల్టెంట్ గా ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఆఫ్రీన్ అనే కంపెనీని సంప్రదించి ఐఐటి బాంబే నిపుణులతో సంయుక్తంగా రీ డిజైన్ చేపట్టేందుకు పనులు చేస్తున్నారని తెలిపారు.ఎన్డి ఎస్ఏ పరీక్షలు నిర్వహిస్తూ ఉపయోగవంతంగాముందుకెళుతున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ ఒక్కటే ఈ నెలాకరు వరకు గానీ జూలై మొదటి వారం వరకు కాని అన్ని పరీక్షలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.వచ్చిన పరీక్షలు నివేదిక ఆదారంగా బ్యారేజ్ పునరుద్ధరణ డిజైన్ చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. డిజైన్ అంత సిద్ధంగా ఉన్న తదుపరి సిడబ్ల్యుసి మరియు ఎన్ డి ఎస్ ఏ అనుమతి తీసుకొని ఈ వర్షాకాలం కాగానే సుమారు నవంబర్ డిసెంబర్ మాసాలలో పనులు మొదలుపెట్టి ఒక వర్కింగ్ సీజన్లో పనులు పూర్తి చేసే ప్రయత్నం చేసి2027ఎండాకాలం వరకు పనులు పూర్తి చేయడానికి ఒక లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి భారత సైన్యంలో అత్యంత నైపుణ్యం అత్యంత అనుభవం కలిగిన కల్నల్ పరిషిత్ మెహ్రా చైర్మన్ ఆధ్వర్యంలో ముందుకు పోతున్నట్లు తెలిపారు. కమిటీలో చాలామంది దేశ విదేశాల నుంచి నిపుణులు పెట్టి ఈ పరీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ఎక్కడ వరకు వచ్చాయో పురోగతిని తనిఖీ చేసేందుకు నేడు తనిఖీకి వచ్చినట్లు తెలిపారు. పునరుద్ధరణ పనులు ప్రారంభించడానికి ముందే ప్రతి బ్యారేజ్ యొక్క ఫిజికల్ కండిషన్ తనిఖీ చేస్తూ సమస్యలు ఉంటే మరమ్మతులు చేసేందుకు కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు.తనిఖీలు కేంద్రాలకు వెళ్ళిన తర్వాత ఎనర్జీ డిస్సిస్మెంట్ కూడా పరిశీలన చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఆర్డిఓ రవీందర్,ఇరిగేషన్ ఎస్ఈ దస్తగిరి,ఈఈ రమేష్, కన్సల్టెంట్ ఈఈ యాదగిరి, గ్రంధాలయ చైర్మన్ రాజబాబు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి,ఎంపిడిఓ సురేందర్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుంది



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి ప్రతినిధి (జూన్ 10)**
సి రమేష్ రెడ్డి మొక్కలు నాటడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి,. తద్వారా పర్యావరణ సమతుల్యత చేకూరి రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ, పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో వార్డు సభ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పంట మార్పిడి, ఎరువుల వాడకం, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి, తద్వారా పర్యావరణ సమతుల్యత చేకూరి రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సదుపాయాలు కలుగుతాయి అన్నారు. అదేవిధంగా గ్రామంలో గత ఐదేళ్ల వ్యవధిలో 18 ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు వ్యక్తులు ఎవరైనా మరణిస్తే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని రూ. 20 వేల లబ్ధి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుందని ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని సూచించారు. ఈ గ్రామసభకు జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీఓ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, పెబ్బేరు వార్డు సభలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, మండల వ్యవసాయ అధికారి, ఎంపీఓ, ఎస్ఐ, పంచాయతీ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

# ప్రజాహితమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ప్రజల సమస్యల పరిష్కారానికి వార్డు సభలు - మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

**మంథని జూన్ 10 (మీడియా టుడే):**
ప్రజాహితమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంథని పట్టణంలోని 4,5 వార్డులలో బుధవారం వార్డు సభలు నిర్వహించారు. ఈ సభలో మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల అభివృద్ధి, పారిశుధ్యం, త్రాగునీరు సరఫరా ,విద్యా , వైద్యం వంటి సంక్షేమ పథకాలు అమలు తదిర తదిత అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించుకునేందుకు వార్డు సభలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల ను పరిశుభ్రంగా ఉంచుోవడా నికి కృషి చేయా లన్నారు.మంత్రిశ్రీధర్ బాబు సహాయ సహకా రాలతో విద్యా, వైద్యం, సంక్షేమం, మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. అలాగే సమస్యల పరిష్కా రానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు నూకల కమల్,ఎరుకల స్రవంతి, జంబోజు శ్రీమతి సమ్మయ్య, కుర్ర లింగయ్య, మెప్మా సీఈఓ లావణ్య, రెవెన్యూ , మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెరగాలి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 10 :**
ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగేష్ శర్మ గురుస్వామి అన్నారు. బుధవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ బుధవారం మాస పూజా కార్యక్రమానికి ఆయన హాజరై అయ్యప్ప ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి నగేష్ శర్మ మాట్లాడుతూ ప్రతినెల 2వ బుధవారం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని, ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెరగాలని ఆయన అన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. అన్న ప్రసాదం కార్యక్రమానికి పూర్తి ఖర్చులు భరించిన ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అయ్యప్ప కరుణ కటాక్షాలు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు పుట్టి మురళి, మీసాల రవి, కోశాధికారి గాజారెడ్డి నర్సారెడ్డి, సహాయ కోశాధికారి షేర్ ఒడ్డెన్న, పెంట జలంధర్, జనార్దన్ గౌడ్, పోల సుధాకర్, మసాల సత్యనారాయణ, బాలాజీ గంగామోహన్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రేగుళ్ల సత్యనారాయణ, డైరెక్టర్ నూతుల నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి, కౌన్సిలర్లు సడక్ వినోద్, నర్మే నవీన్, భూపేందర్, గంగూలీ, బొప్పెన ప్రసాద్, కలిగోట గంగాధర్, నూతల శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, దత్తు గురుస్వామి, పూల నర్సయ్య, అశోక్, ఉదయ్, శ్రీహరి, మీసాల రాజేశ్వర్, పూజ నరేందర్, నందు, పూల ప్రసాద్, గంగాధర్ గౌడ్, రవి, నోముల నవీన్ రెడ్డి, కౌటిక విజయ్, లీడర్ శీను, గంగాధర్, శుభం, నవీన్, మహేష్ మోటార్స్ మహేష్, నరేష్, వరుణ్, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే గ్రామసభల లక్ష్యం

**నడిగూడెం, జూన్ 10(మీడియా టుడే)-:**



మండలంలోని వల్లాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ అధికారి మల్సూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారమే గ్రామ సభల లక్ష్యమని అన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసమే ప్రభుత్వం 99 రోజుల ప్రగతి ప్రణాళికను అమలు చేస్తుందని ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమవుతుందనీ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం సర్పంచ్ కేసగాని సరితలక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన సమస్యలపై అవగాహన కల్పిస్తూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. తారతమ్య బేదాలు లేకుండా సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు జిపిఓ శోభన్ బాబు ,ఎంఈవో వనం సత్యనారాయణ, ఏఈఓ రేణుక, గ్రామ కార్యదర్శి రణబోతు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల పనులకు శంకుస్థాపన

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 10:**



కొడకండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలలో విద్యార్థినుల కోసం చేపట్టనున్న అదనపు వసతుల నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. విద్యార్థినుల విద్యాభివృద్ధి, మెరుగైన వసతి మరియు సౌకర్యాల కల్పన లక్ష్యంగా చేపట్టిన ఈ అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల కోసం రూ.41.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల బాలికలకు కూడా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.. పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు, వసతి గదులు, తాగునీటి మరియు పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అన్ని అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడితే గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు..విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్‌లో అడ్మిషన్లకు భారీ స్పందన

**- దోస్త్ మూడో దశ ప్రవేశాలకు జూన్ 15 వరకు అవకాశం**

**విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**ఉప్పల్, జూన్ 10 (మీడియా టుడే ప్రతినిధి):**




డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ (దోస్త్) ద్వారా జరుగుతున్న డిగ్రీ ప్రవేశాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ తెలిపారు.మొదటి రెండు దశల ప్రవేశాల్లోనే బీకాం, బీఏ, బీఎస్సీ (ఎంపీసీ, ఎంపీసీఎస్) కోర్సుల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు భర్తీ అయ్యాయని వెల్లడించారు. ప్రస్తుతం బీఎస్సీ (బీజెడ్సీ) కోర్సుల్లో జీవశాస్త్రాలపై ఆసక్తి ఉన్న ఇంటర్ బైపీసీ విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఇంటర్మీడియట్, ఇంటర్ సప్లిమెంటరీ, ఓపెన్ ఇంటర్ (టీఓఎస్ఎస్), ఇంటర్ ఒకేషనల్ కోర్సు (ఎంఎల్టీ), బ్రిడ్జ్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు కూడా డిగ్రీ ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ఇప్పటివరకు దోస్త్‌లో నమోదు చేసుకోని విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఎంసెట్, నీట్ వంటి ప్రవేశ పరీక్షల్లో ఆశించిన అవకాశం దక్కని విద్యార్థులకు బీఎస్సీ ఎంపీసీఎస్, బీజెడ్సీ కోర్సులు ఉన్నత విద్యకు మంచి మార్గమని తెలిపారు.దోస్త్ సమన్వయకర్త జె. విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ ఉప్పల్ పరిసర ప్రాంత విద్యార్థులు జూన్ 15లోపు 12816 దోస్త్ కోడ్ కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌ను ఎంపిక చేసుకోవాలని కోరారు.దోస్త్ ద్వారా సీటు పొందిన విద్యార్థులు జూన్ 20 నుంచి కళాశాలను సందర్శించి అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు. మొదటి సెమిస్టర్ తరగతులు జూలై మొదటి వారంలో ప్రారంభమవుతాయని వెల్లడించారు.ప్రవేశ ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాలు, సహాయం కోసం సాంకేతిక సహాయకులు సూర్యను 8985927019, దోస్త్ సమన్వయకర్తను 8686939844 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

### వలిగొండ మండల సిపిఎం, సిపిఐ నాయకులు చేస్తున్న

# ఆరోపణలను ఖండించిన మహిళ సంఘ నాయకులు

**మహిళా సంఘం భవన నిర్మాణంపై సిపిఎం, సిపిఐ నాయకులు చేస్తున్న**

**ఆరోపణలు ఖండించిన గ్రామ సర్పంచ్ : సుక్క ముత్యాలు**





**వీడియో టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 10**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో గత మూడు నాలుగు రోజులుగా జరుగుతున్న వివాదంలో వలిగొండ మండల సిపిఎం, సిపిఐ నాయకులు గ్రామంలోని ఇతర నాయకులు చేస్తున్న ఆరోపణలను బుధవారం రోజు ఆరూర్ గ్రామంలో మహిళ సంఘం సంఘ బంధం అధ్యక్షురాలు బోగారం మాధవి మహిళా సంఘ సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిపిఎం సిపిఐ నాయకులు గ్రామంలోని ఇతర నాయకులు మహిళ సంఘం భవనంపై చేస్తున్న నిరాదాహారమైనవని ఆమె అన్నారు. బూడిద మణేమ్మ వెల్వర్తి గ్రామానికి చెందిన మహిళ ఆమె చేసే ఆరోపణలు నిరాధారణమైనవని ఆమె ఇంటి స్థలం సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కానీ ఇతర ఏవైనా ఆధారాలు ఉన్నచో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పాలకవర్గం సభ్యులకు గ్రామ ప్రజలతో తమ సమస్యపై పరిష్కారం కోరాలని ఆమె అన్నారు. బూడిద మణేమ్మ ఇంటి స్థలం కు సంబంధించిన ఆధారాలు ఏవి లేనందున డిఎల్పిఓ సందర్శించి ఇంటి స్థలానికి సంబంధించిన ఎలాంటి హక్కులు లేవని వారు దర్యాప్తు చేసి నిర్ధారించారని అలాంటప్పుడు సిపిఎం సిపిఐ నాయకులు ఈ మహిళా సంఘ భవన నిర్మాణానికి సంబంధించిన స్థలంపై దళిత సర్పంచ్ అయిన సుక్క ముత్యాలు పై ఆరోపణలు చేయడం సబబు కాదని వారు ఈ సమావేశంలో ఖండించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు మాట్లాడుతూ గ్రామంలో బూడిద మణేమ్మకు ఎలాంటి ఇంటి స్థలము గానీ లేదని ఆమెకు ఇంటి స్థలంపై ఎలాంటి ఆధారాలు కానీ లేవని ఆయన తెలిపారు. ఆమెకు ఆధారాలు ఉన్నచో గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆధారాలు చూపించాలని ఆయన తెలిపారు. మండల సిపిఎం సిపిఐ నాయకులను గ్రామంలోని ఇతర నాయకులతో కలిసి ఆమె చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని ఆయన అన్నారు. అరూరు గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులపై మండల అధికారులు మండల మహిళా సంఘాల సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ మహిళా సంఘ భవన నిర్మాణానికి సహకరించాలని ఆయన అన్నారు. ఈ అసత్య ఆరోపణలు చేస్తున్న మండల సిపిఎం సిపిఐ నాయకులపై జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేస్తానని తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా రాష్ట్ర నాయకులకు ఫిర్యాదు చేస్తానని ఆయన అన్నారు. అనంతరం బీసీ కాలనీలోని 9వ వార్డ్ మెంబర్ పులగల్ల మత్స్యగిరి మాట్లాడుతూ బూడిద మణేమ్మకు 9వ వార్డులోని బీసీ కాలనీలో ఆమె ఇంటి స్థలానికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేవని ఏవైనా ఆధారాలు ఉన్నచో గ్రామపంచాయతికి తీసుకొచ్చి గ్రామ ప్రజల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలని మండల సిపిఎం, సిపిఐ నాయకులు ఇతర నాయకులతో ఈ మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులను నిలిపివేయడానికి చూస్తే ఊరుకునేలేదని ఆమెకు సహకరిస్తున్న వారిని హెచ్చరించారు. ఈ సమావేశంలో అరూర్ గ్రామ మహిళ సంఘాల సభ్యులు మహిళ సంఘం అధ్యక్షులు మహిళ సమాఖ్య అధ్యక్షురాలు తదితర మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన సిపిఐ పార్టీ నాయకులు

**ధరలు తగ్గిస్తారా లేక గద్దె దిగుతారా - కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదల పొట్టకొడుతున్న కేంద్రం**

**జూ× జాతీయ కమిటీ సభ్యులు సురవరం విజయలక్ష్మి - అధిక ధరలతో అల్లాడుతున్న సామాన్య ప్రజానీకం.**

**-- సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు - పెంచిన ఇంధన, గ్యాస్ ధరలతో పేదోడి నడ్డివిరుస్తున్న కేంద్ర సర్కార్.**

**భారీ ర్యాలీ, అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా**




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 10)**

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో వందలాదిమంది సిపిఐ శ్రేణులు స్థానిక పిజెపి క్యాంపు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద పెట్టిన నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యదర్శి సురవరం విజయలక్ష్మి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలంతా ఏకమై మోడీని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు 12 ఏళ్ల మోడీ పాలనలో అధిక ధరలకు హద్దు లేదు దేశంలో సామాన్యుడు ధరల భారాలతో నలిగి పోతున్నాడన్నారు వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ వంట నూనె పప్పులు ఇలా నిత్యవసరల ప్రతి వస్తువుపై ధరలు పెంచి కార్పొరేట్లకే దేశ సంపద దోచి పెడుతున్నాడన్నారని విమర్శించారు.ఒకవైపు నీట్ పరీక్ష లీకై విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం దానిపై నరేంద్ర మోడీ నోరు మెదపడం లేదన్నారు వెంటనే సంబంధిత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భర్త రఫ్ చేయాలన్నారు మోడీ పాలనలో అచ్చే దిన్ కాదని సామాన్యుడు సచ్చే దిన్ అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నిరుద్యోగుల నడ్డి విరిచిందన్నారు ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేస్తూ ఆదాని అంబానీలకే గులాంగిరి చేస్తూ వారి డబ్బుతోనే ప్రతి ఎన్నికల్లో గెలుస్తుంది అన్నారు. దేశ సంపద కేవలం ఆదాని అంబానీ జేబులోకే పోతుందని వారికి మాత్రమే ప్రధానిగా మోడీ పని చేస్తున్నాడు అన్నారు వంటగ్యాస్ ధర 2014లో 500 ఉంటే నేడు వెయ్యి రూపాయలు దాటిందన్నారు ఎన్నికలు కాగానే 60 రూపాయలు నిన్నటికి నిన్న 29 రూపాయలు ఇష్టా రీతిన పెంచుతున్నాడు అన్నారు. ఒకవైపు కృత్రిమ కొరత సృష్టిస్తూ పెట్రోల్ డీజిల్ ప్రజలకు అందుబాటులో లేకుండా మోడీ చూస్తున్నాడని ఇది కేవలం కార్పొరేట్లకే మేలు కలుగుతుందన్నారు90 రూపా యలవంటనూనె నేడు 200 రూపాయలుగా పెరిగిందన్నారు 40 రూపాయల పప్పులు నేడు 160 రూపాయలు పెరిగాయన్నారు సామాన్యుడు ఎలా బతకాలని ఆమె నిలదీశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అధిక ధరలను నియంత్రించకుంటే గద్దె దిగాలని డిమాండ్ చేశారు.మోడీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు గద్దె దించడం ఖాయమని జోస్యం చెప్పారు,రూపాయి విలువ పడిపోతున్న పట్టించుకోకుండా కేంద్రం సాకులు చెపుతుందని పేర్కొన్నారు. జూ× జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు మాట్లాడుతూ అమెరిక అధ్యక్షుడు ట్రంపు కు తలొగ్గి ఈ దేశ సంపదను, ప్రతిష్ట ను తాకట్టు పెట్టారన్నారు. ధనవంతుల కోసమా పెదాలకోసమా మోడీ ఉన్నదని ఎవరైనా అడిగితే ధనవంతుల కోసం మోడీ ఉంటారని వారికోసమే మాట్లాడుతారని అందుకే చమురు కంపెనీలు ముఖ్యము ప్రజలు ముఖ్యము కాదన్నట్లు ధరల విషయంలో మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శలు చేశారు. ఈ దేశం సంక్షోభం లోకి పోకుండా అభివృద్ధి చెందాలంటే బీజేపీ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ పేరుతో దోచుకొని రైతులు కార్మికులు సామాన్యులు దేశంలో బిక్షాగల్లు గా మార్చడానికి పాలన సాగుతున్నట్లు అనుమానం కలుగుతుం దన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలు తగ్గించకపోతే కేంద్ర బిజెపి మోడీ పాలనకు చరమగీతము పాడాల్సిన సమయం ఆసన్నమైతుందని పేర్కొన్నారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ రేట్ ఆఫీసర్ అయిన తాసిల్దార్ కి సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాసిం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ జి రంగన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగార్జున రవి, ప్రతాప్ ఈశ్వర్ , సిపిఐ గద్వాల మండల సహాయ కార్యదర్శి వెంకటేష్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రవీణ్ ఏఐటియుసి హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు నారాయణ రాజు ఏఐటీయూసీ ట్రాన్స్పోర్ట్ అధ్యక్షులు మస్తాన్ వెంకట్ రాములు, ధరూరు మండల కార్యదర్శి ఈశ్వర్ మల్లకల్ మండల కార్యదర్శి రంగన్న ఇటికల మండల కార్యదర్శి ఆశన్న,కేటి దొడ్డి మండల కార్యదర్శి ప్రతాప్ ఏఐటీయూసీ నాయకులు నాగరాజు, పరుశరాములు బంగారు తిమ్మప్ప రాజు,ధర్మన్న వెంకటేశు మహిళా సంఘం నాయకులు సంధ్య , సిపిఐ,రైతులు కార్మికులు తదితరులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ అంకిత్- ఎల్‌నినో హెచ్చరికల నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణపై రైతులకు కలెక్టర్ సూచనలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 10(మీడియా టుడే):**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజా సమస్యలు, గ్రామాభివృద్ధి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల మండల అధికారులు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని గ్రామసభకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గత మూడు దశాబ్దాల్లో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడ్డాయని, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ద్వారా ప్రభుత్వ సేవలు మరింత ప్రజలకు చేరువ అవుతున్నాయని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలని సూచించారు. గత సీజన్‌లో ఇబ్బందులకు గురిచేసిన పీఆర్-126 వరి రకాన్ని సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను వినియోగించాలని కోరారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయ తీలు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి డ్రైనేజీల శుభ్రత, నిల్వ నీటి తొలగింపు, ఆయిల్ బాల్స్ వినియోగం వంటి చర్యల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు అందిస్తామని, అర్హులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ-ప్రైమరీ విద్యా విధానంలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలానికి మూడు ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు తెలిపారు.పారదర్శక ఓటరు జాబితా తయారీకి ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, ఇంటింటికి వచ్చే బీఎల్‌వోలకు సరైన వివరాలు అందించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ సభకు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీఓ షబానా, మండల వ్యవసాయ అధికారి అనూష, ఇతర మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలను భద్రపరిచిన గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి( జూన్ 10 ).**

సి రమేష్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎం లను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెల్సుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే బుధవారం నాడు గోదాంలోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీ చేసినట్లు చెప్పారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు, సీ సెక్షన్ సిబ్బంది రాజేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుంచి శంకర్, కాంగ్రెస్ నుంచి వేనా చారి, సిపిఎం నుంచి పరమేశ్వర్ చారి, బీజేపీ నుంచి కొమ్ము శ్రీనివాస్, పెద్దిరాజు, బీ ఆర్ ఎస్ నుంచి జమీల్, ఎంఐఎం నుంచి అప్సర్, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## శాతవాహన వ్యాపార వాణిజ్య నిర్వహణ కళాశాల నూతన ప్రిన్సిపల్ నియామకం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10 :**




శాతవాహన విశ్వవిద్యాలయంలోని వ్యాపార, వాణిజ్య నిర్వహణ కళాశాల (కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్) కళాశాల నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ శ్రీరంగప్రసాద్ ను నియమిస్తూ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆదేశాలు జారీ చేయగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ నియామక పత్రాలు అందజేయగా విసి సమక్షంలో అందుకున్నారు. డాక్టర్ రంగప్రసాద్ ప్రస్తుతము బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా ఐక్యూఏసి డైరెక్టర్గా పనిచేస్తున్నారు. ఇంతకుముందు ఆయన శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేశారు. అనేక కార్యశాల సదస్సులు బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో నిర్వహించి పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## పిప్రిలో బాధిత కుటుంబాన్ని ఆర్థిక సహాయం

### -ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 10 :**



ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో బాధితులు రాజమల్లు కుటుంబాన్ని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల రాజమల్లు ఇల్లు దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ బుధవారం ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన మాట్లాడుతూ ఎంతో కలిసిమెలిసి ఉండే గ్రామాల్లో ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. గ్రామాల్లో కులమతాలకు అతీతంగా ఒకరి నొకరు గౌరవం ఇచ్చుకోవాలన్నారు. ఈ కుటుంబ సభ్యుల ఇంటిపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు వచ్చి పరామర్శించడం కాదు తమకు తోచిన విధంగా వారికి అండగా నిలవాలని కోరారు. చట్టం ముందు అందరు సమానమేనని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం నేరమని, ఇలాంటి వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేవలం పరామర్శించడం కాకుండా బాధితులకు తమ వంతుగా అండగా నిలవాలని కోరారు. ఈ పరామర్శలో ఎక్స్ ఎన్ పి టి సి కేసి ముత్తెన, ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, అర్గుల్ సురేష్, నూకల శేఖర్, వినోద్, దినేష్, భీమయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గ్రామాభివృద్ధితో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

**జగదేవ్ పూర్ : జూన్10, (మీడియా టూడే)**



జగదేవ్పూర్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి పనులు, రూ.1.20 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంకు నిర్మాణం, హాస్టల్ వసతి సదుపాయాల మెరుగుదలతో పాటు పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచిస్తూ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వికాస్, ఉపసర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు భాస్కర్, శ్రీలత రామచంద్రం, మంజుల, బాల్ నరసయ్య, బాబు, సంధ్య, సాయి, ఇస్మాయిల్, మాధన్ రెడ్డి, వెంకటేష్, మల్లేశం ఆంజనేయులు, మౌనిక, నర్సింలు, అనిత, శేఖర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లుళ్లకు బట్టలతో పాటు హెల్మెట్లు బహుమతిగా ఇవ్వండి

**"గమ్యస్థానానికి చేరుకోవడం ముఖ్యమే.. సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది"**

**'ఆరైవ్ అలైవ్' కార్యక్రమంలో ప్రజలకు అవగాహన.. హెల్మెట్ల పంపిణీ**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో.జూన్ 10.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఫసల్వాడి గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభ విశేషంగా ఆకట్టుకుంది. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో నిర్వహించిన 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**"నో హెల్మెట్ -- నో ఎంట్రీ" అమలు**

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఫసల్వాడి గ్రామం రోడ్డు భద్రత విషయంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని సంకల్పించిందన్నారు. గ్రామసభ తీర్మానం మేరకు ఇకపై హెల్మెట్, సీటు బెల్ట్ లేకుండా ప్రయాణించే వారికి గ్రామంలో ప్రోత్సాహం ఉండదని తెలిపారు. "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" విధానాన్ని గ్రామస్థుల సహకారంతో అమలు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రజల్లో మంచి అవగాహన కల్పిస్తోందని, ఫసల్వాడి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమని అన్నారు.

**రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఎస్పీ**

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సమాజానికి పెను సవాలుగా మారాయని అన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, అనేక కుటుంబాలు తమ కుటుంబ యజమానులను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివేనని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల భాగస్వామ్యం ఉంటే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.

**హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుంది: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ 'ఆరైవ్ అలైవ్' అంటే గమ్యస్థానానికి క్షేమంగా చేరుకోవడమని వివరించారు. చాలామంది చిన్నచిన్న కారణాలతో హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, అలాంటి అలవాట్లు ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందన్నారు. "జుట్టు చెడిపోతుంది", "సీటు బెల్ట్ ఇబ్బందిగా ఉంటుంది" వంటి కారణాలు చెప్పి భద్రతా పరికరాలను ఉపయోగించకపోవడం సరికాదన్నారు. ఒక కుటుంబ యజమాని ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక, మానసిక నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని చెప్పారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజలలో భద్రతా సంస్కృతి పెంపొందించడమే 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. "మనం కొత్త మొబైల్ కొనుగోలు చేస్తే వెంటనే స్క్రీన్ గార్డ్, కవర్ కొనుగోలు చేస్తాం. కానీ మన ప్రాణాలను కాపాడే హెల్మెట్ కొనుగోలు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటాం. మొబైల్ కంటే మన ప్రాణాల విలువ ఎంతో ఎక్కువ" అని పేర్కొన్నారు. హెల్మెట్ కేవలం ట్రాఫిక్ పోలీసుల కోసం ధరించేది కాదని, అది మన కుటుంబం కోసం, మన ప్రాణాల కోసం ధరించాల్సిన భద్రతా కవచమని వివరించారు. కారులో డ్రైవర్ మాత్రమే కాకుండా ముందు, వెనుక సీట్లలో కూర్చున్న ప్రయాణికులందరూ సీటు బెల్ట్ ధరించాలని డీజీపీ సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు సీటు బెల్ట్ ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మద్యం సేవించిన పరిస్థితుల్లో స్వయంగా వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను వినియోగించాలని సూచించారు.

**హెల్మెట్ను బహుమతిగా ఇవ్వండి,**

తెలంగాణ ప్రజలలో పండుగలు, శుభకార్యాల సందర్భంగా కొత్త బట్టలు, ఇతర బహుమతులు ఇచ్చే సంప్రదాయం ఉందని డీజీపీ గుర్తుచేశారు. అదే విధంగా ప్రాణరక్షణకు ఉపయోగపడే హెల్మెట్ను బహుమతిగా ఇవ్వడం మంచి అలవాటుగా మారాలని సూచించారు. అల్లుళ్లకు, బంధువులకు, యువతకు హెల్మెట్లు బహుమతిగా ఇస్తే రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెరుగుతుందని చెప్పారు.

**యువతే మార్పుకు నాంది,**

రోడ్డు భద్రత విషయంలో యువత కీలక పాత్ర పోషించాలని డీజీపీ పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. కార్యక్రమం ముగింపులో గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎంహెచ్వో లలిత, ఆర్డీవో రాజేందర్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎమ్మార్వో దశరథ్, జిల్లా పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సిపిఐ కలెక్టరేట్ ముట్టడి విజయవంతం

**- కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు.. పోలీసులతో తోపులాట**

**- ధరలను నియంత్రించకుంటే ప్రజాగ్రహం తప్పదన్న సాబీర్ పాషా**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 10(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉత్కంఠభరితంగా సాగింది. పెంచిన ఇంధన ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువులను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. భారీ ప్రదర్శన అనంతరం కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద నేలపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. శాంతియుత ధర్నాను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో నాయకులు, పోలీసుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో ఆగ్రహించిన కార్యకర్తలు ప్రధాన ద్వారాన్ని తోసుకుంటూ కలెక్టరేట్లోకి ప్రవేశించేందుకు యత్నించగా, పోలీసులతో తోపులాట జరగడంతో కలెక్టరేట్ పరిసరాలు ఉద్రిక్తంగా మారాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో ఇంధన ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి రేషన్ దుకాణాల ద్వారా అన్ని రకాల నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో బ్లాక్ మార్కెట్ను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు .అనంతరం సిపిఐ నాయకులు అడిషనల్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, సరెడ్డి పుల్లారెడ్డి, కె. సారయ్య, మున్నా లక్ష్మికుమారి, చంద్ర నరేంద్రకుమార్, వి. పూర్ణచందర్ రావు, జి. వీరాస్వామి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, రేసు ఎల్లయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, భూక్యా దస్రు, యు. రాహుల్, ఎస్.కె. ఫహీమ్, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్మన్ భాషా శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 10, 2026:** జర్మన్ భాష శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, టాస్క్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, టామ్ కామ్ మేనేజర్ నాగభారతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో నర్సింగ్, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో లక్షలాది ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయని, తెలంగాణ యువత అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్ర ప్రభుత్వం టాస్క్ ద్వారా జర్మన్ భాషా శిక్షణ అందిస్తుందని తెలిపారు. ఉద్యోగం ఎక్కడ లభిస్తే అక్కడికి వెళ్లి పని చేసే దృక్పథం యువతలో ఉండాలని తెలిపారు. తాను పారిశ్రామికవేత్తగా పని చేసిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ మార్కెట్ ఉన్న ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించడం వల్ల వేలాది మందికి ఉపాధి కల్పించగలిగామని తెలిపారు. స్థానికతకే పరిమితం కాకుండా అవకాశాలను వెతుక్కుంటూ ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జర్మనీలో నెలకు 2 లక్షల 50 వేల రూపాయలు, ఆపైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ ఏజెన్సీల మోసాలకు గురి కాకుండా ప్రభుత్వ సంస్థ అయిన టాస్క్ ద్వారా శిక్షణ పొంది విదేశీ ఉద్యోగాలను పొందాలని, ఇప్పటికే ఈ కార్యక్రమానికి 112 మంది యువత నమోదు చేసుకున్నారని, వారందరికీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు నెలకు 2 వేల రూపాయల స్టైఫండ్ అందిస్తోందని, అదే విధంగా జర్మన్ భాషా శిక్షణ పొందుతున్న అభ్యర్థులలో 80 శాతం హాజరు నమోదు చేసుకున్న వారికి కాకా వెంకటస్వామి ట్రస్ట్ తరఫున అదనంగా నెలకు 1 వేయి రూపాయల స్టైఫండ్ అందిస్తామని తెలిపారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని, జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు. జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. మందమర్రిలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి వారం తాను స్వయంగా శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అభ్యర్థులతో కలిసి జర్మన్ భాషను నేర్చుకుంటానని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. అంతకుముందు క్లబ్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జర్మన్ భాషా శిక్షణలో బీటూ సర్టిఫికేషన్ పూర్తి చేసిన మరియన్ పాసల్, హుబా ఫాతిమా లకు ఆఫర్ లెటర్లు అందజేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగెం గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పరిశీలించిన జిల్లా ముఖ్య కార్య నిర్వాణాధికారి : శోభారాణి

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 10**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామాన్ని బుధవారం రోజు సందర్శించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించిన జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి శోభారాణి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసి నిర్మాణ పనులను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ద్రవ, వ్యర్ధాల నిర్వహణ కేంద్రంను సందర్శించి సహజ పద్ధతులలో సేంద్రియ ఎరువు తయారీకి సంబంధించిన మార్గదర్శకాలను సిబ్బందికి వివరించారు. సేంద్రియ ఎరువుల పట్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు మరింత మెరుగుపరచడంతో పాటు సేంద్రియ ఎరువుల తయారీ మరియు వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. తదుపరి ఐకెపి కేంద్రాల సంబంధించి సందర్శించి వరి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ధాన్యం కొనుగోలు నిల్వ మరియు రవాణా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని నర్సరీ సందర్శించి మొక్కలు, నారు మొక్కల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని మొక్కలు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృత స్థాయిలో మొక్కలను నాటడం చేపట్టేందుకు ప్రజలకు ప్రోత్సహించాలని ఆదేశించారు. నర్సరీ నిర్వహణ మొక్కల ప్రాంగరక్షణ మరియు పచ్చదనం పరిరక్షణ గ్రామ పంచాయతీ కార్యదర్శి లు మనసేవకు ఫీల్డ్ అసిస్టెంట్ మరియు బృందం చేపడుతున్న కృషిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి పారిశుధ్యం, అభివృద్ధి మరియు హరితహారం కార్యక్రమాల అమలుపై అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కే. జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### చైర్ పర్సన్ సామేని సుజాత

### స్మశాన వాటికసిసి రోడ్డుకు 40 లక్షలు మంజూరు

**మీడియా టుడే మధిర:**



ప్రజల ఆకాంక్షలను అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషితో మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తున్నారని చైర్పర్సన్ సామినేని సుజాత సంతోషం వ్యక్తం చేశారు. మధిర మున్సిపాలిటీలోని ఇల్లందులపాడు స్మశాన వాటిక సీసీ రోడ్డు నిర్మాణానికి రూ .40 లక్షల అంచనా వ్యయంతో నగర అభివృద్ధి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు నాణ్యతతో కూడిన రోడ్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సిసి రోడ్ నిర్మాణం మంజూరు కావడం ఇల్లందులపాడు గ్రామ వాసుల చిరకాల వాంఛని అందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోన ధని కుమార్, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్త, రంగా శ్రీను, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, సుధాకర్, ఇల్లందులపాడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పశువుల సంచారాన్ని నివారించాలి

**- చర్యలు చేపట్టాలని ఐఎఫ్‌టియు డిమాండ్**

**- ఎస్ఓటు జీఎం కు ఐఎఫ్‌టియు వినతిపత్రం**

**మణుగూరు,జూన్ 09( మీడియా టుడే):**




పీవీ కాలనీలో పశువుల సంచారాన్ని అరికట్టి, ఇటీవల చింతల ఎల్లమ్మ మృతి వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఏరియా ఎస్.ఓ టు జీఎం డి. వెంకట రామారావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.డి. నాసర్ పాషా మాట్లాడుతూ, పశువుల సంచారం వల్ల కాలనీలో పారిశుద్ధ్య సమస్యలు పెరుగుతున్నాయని, పచ్చదనం దెబ్బతింటోందని తెలిపారు. వర్షాకాలంలో పార్కింగ్ స్థలాలు పశువులకు ఆశ్రయంగా మారడంతో వాహనాలకు నష్టం జరుగుతోందన్నారు. ఇటీవల పశువుల పోట్లాటలో సింగరేణి ఉద్యోగి తల్లి చింతల ఎల్లమ్మ (80) మృతి చెందడం కాలనీవాసులను కలచివేసిందన్నారు. ఈ సమస్యపై పలుమార్లు యాజమాన్యం, కూనవరం పంచాయతీకి వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీవీ కాలనీలో పశువులు, కోతుల సంచారాన్ని అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, పశువుల యజమానులపై చర్యలు తీసుకుని వాటిని గోశాలలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు అంగోత్ మంగీలాల్, గుర్రం శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ఈ. రాజేష్, వరికెళ్ల ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10 :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూర ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బర్త్ డే కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

**మానకొండూర్ లో...**

మానకొండూర్ మండల కేంద్రంలోనే కాకుండా కొండపలకల, గంగిపల్లి,వన్నారం, గట్టుదుద్దెనపల్లి,చెంజర్ల, ,నిజాయితీ గూడెం, పెద్దూరుపల్లి,ఖాదరగూడెం ,వన్నారం, రంగపేట, కెల్లేడు, మద్దికుంట, వేగురవెల్లి, ఊటూరు,పచ్చునూరు,వెల్ది, సదాశివపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేశారు. బాణసంచా కాల్చారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, గొల్లెన కుమార్, బుర్ర శ్రీధర్, రామడుగు హరీశ్, దూలం దేవేంద్ర, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, వరాలచారి, జేడి శ్యామ్, బుర్ర శ్రీకాంత్,కనకం కుమార్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఏఎంసీ,సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శంకరపట్నం మండలంలో...**

శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కొత్తగట్టు టెంపుల్ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉప్పుగళ్ల మల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కె .చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ మండలంలో...**

తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి,తమ్మనవేణి రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గన్నేరువరం మండలంలో...**

గన్నేరువరం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, బుర్ర తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచారు.

**బెజ్జంకి మండలంలో...**

బెజ్జంకి మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పార్టీ నాయకులు బైరం సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లంతకుంట మండలంలో...**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్గందుల ప్రసాద్, మాతంగి అనిల్, బి.రమేశ్, ఆకుల వెంకన్న తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్ల కొత్త కనెక్షన్‌కు మామూళ్లు ఇవ్వలేదని త్రాగు నీటి సరఫరా బంద్ చేసిన లైన్‌మె

### లంచం ఇవ్వనిదే గద్వాల మున్సిపాలిటీలో ఏ పనీ జరగడం లేదు: పట్టణ ప్రజల ఆగ్రహం

### గద్వాల మున్సిపాలిటీలో రాజ్యమేలుతున్న అవినీతి

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 10)**

గద్వాల మున్సిపాలిటీలో అవినీతి ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి నిదర్శనంగా, కొత్తగా తీసుకున్న వాటర్ కనెక్షన్‌కు మామూళ్లు ఇవ్వలేదన్న నెపంతో ఏకంగా త్రాగునీటి సరఫరానే నిలిపివేసిన దారుణ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మున్సిపాలిటీ పరిధిలోని భీంనగర్‌లో నివసిస్తున్న ఓ ఇంటి యజమాని తన ఇంటి అవసరాల నిమిత్తం గత ఏప్రిల్ నెలలో త్రాగునీటి కనెక్షన్ కోసం మున్సిపాలిటీ నుంచి అన్ని రకాల అనుమతులు పొందారు. ఇందుకోసం ప్రభుత్వం నిర్ణయించిన రుసుము రూ. 7,050లను చలాన్ రూపంలో అధికారికంగా చెల్లించారు. అంతటితో ఆగకుండా వాటర్ కనెక్షన్ పైప్‌లైన్ కూలీల ఖర్చుల కోసం అదనంగా మరో 2,300 కూడా ఖర్చు చేశారు. కనెక్షన్ తీసుకున్న మొదటి నెల రోజుల పాటు త్రాగునీటి సరఫరా సక్రమంగానే సాగింది. అయితే, గత 15 రోజుల నుంచి సదరు ఇంటికి త్రాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పైప్‌లైన్‌లో ఏదైనా సాంకేతిక సమస్య ఉందేమోనని భావించిన బాధితుడు, స్థానిక వాటర్ లైన్‌మెన్ ను ఫోన్ ద్వారా సంప్రదించారు. దీనిపై లైన్‌మెన్ స్పందిస్తూ."మాకు ఇవ్వాల్సిన మామూళ్లు (లంచం) ఇవ్వలేదు కాబట్టే లైన్ కట్ చేశాను. నువ్వు ఎవరికైనా చెప్పుకో. మామూళ్లు ఇస్తేనే త్రాగునీటి సరఫరా పునరుద్ధరిస్తాం" అని బహిరంగంగానే బెదిరిస్తూ, ఖరాకండిగా సమాధానం ఇచ్చారు అని చెప్పారు అధికారుల ఉదాసీనత -- ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంలైన్‌మెన్ మాట్లాడిన ఆడియో మరియు లంచం వ్యవహారాన్ని ఒక వార్డు కౌన్సిలర్ గద్వాల మున్సిపల్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, లైన్‌మెన్‌తో మాట్లాడి త్రాగునీటి సరఫరాను వెంటనే పునరుద్ధరిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చి మూడు రోజులు గడుస్తున్నా, ఇప్పటి వరకు ఆ ఇంటికి చుక్క నీరు కూడా విడుదల కాలేదు. ఒక మున్సిపల్ ఛైర్మన్ చెప్పినా కింది స్థాయి సిబ్బంది వినకపోవడం చూస్తుంటే మున్సిపాలిటీలో అవినీతి తిమింగలాలు ఏ స్థాయిలో రాజ్యమేలు తున్నాయో అర్థమ వుతోంది. ప్రభుత్వ నిబంధనల మేర త్రాగు నీటి కనెక్షన్ కోసం ప్రభుత్వానికి చలాన్ కట్టి, లంచం ఇవ్వలేదన్న ఒకే ఒక్క కారణంతో సామాన్య ప్రజల ప్రాథమిక హక్కైన త్రాగునీటిని నిలిపివేయడంపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంచం ఇవ్వనిదే గద్వాల మున్సిపాలిటీలో ఏ చిన్న పనీ కావడం లేదని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇది ఇలా ఉండగా రాజకీయ నాయకులు పలుకుబడితో ఎలాంటి అపరాద రుసుం చెల్లించకుండా అనేక మంది డ్రింకింగ్ వాటర్ కనెక్షన్ పొందారు. నిబంధనల మేరకు అస్తిపన్ను, డ్రింకింగ్ రుసుము చెల్లిస్తేనే కొత్త కనెక్షన్ ఇవ్వాలి. అన్ని చెల్లించిన వారికి ముడుపులు ఇవ్వాలి, రాజకీయ నాయకుల జోక్యంతో కనెక్షన్ వారి నుంచి ఎలాంటి ముడుపులు అడగడం లేదు. గద్వాల మున్సిపాలిటి అన్ని వార్డులలో కొత్త కౌన్సిలర్లు ఎన్నుకోబడారు. వాళ్లకు పాలన మీద పట్టు దొరకకపోవడంతో మున్సిపాలిటిలో కింది స్తాయి సిబ్బంది నుంచి పై స్థాయి అధికారి వరకు ఇష్టారాజ్యం అయిపోయిందని పలు వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు వార్డు సమస్యలతో పాటు పాలన పై పట్టు సాధిస్తే భవిష్యత్ ఉంటుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారుల జిల్లా కలెక్టర్ స్పందించి, లంచగొండి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే సదరు ఇంటికి త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని భీంనగర్ కాలనీవాసులు పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## డాక్టర్ ఎం. ఎఫ్. గోపీనాథ్ ఆయన తత్వం ఆత్మగౌరవం

# ఆయన పొగరు ఎందరినో గాయపరిచింది

### డాక్టర్ గోపీనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు



**ఖమ్మం నగరం:** తెలంగాణ మట్టిలో పుట్టిన కొన్ని వ్యక్తిత్వాలు కాలంతో కొలవబడవు. పోరాటాలతో కొలవబడతాయి. పదవులతో కొలవబడవు. ప్రభావంతో కొలవ బడతాయి. అలాంటి అరుదైన వ్యక్తిత్వాల్లో డాక్టర్ ఎం. ఎఫ్. గోపీనాథ్ ఒక శిఖరం. ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, అయ్యవారిగూడెం పల్లె నేల నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం భారత వైద్య రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన స్థాయికి చేరుకుంది. దేశంలో తొలి దళిత కార్డియాలజిస్టులలో ఒకరిగా నిలిచిన ఆయన జీవితం శ్రమకు సంకల్పానికి ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం. డాక్టర్ గోపీనాథ్ పేరు వినగానే గుర్తుకు వచ్చేది ఆత్మగౌరవం. ఆ ఆత్మగౌరవం ఆయన గర్వం తరతరాలుగా అణచివేతను ఎదుర్కొన్న సమాజం తలెత్తుకుని నిలబడిన చరిత్ర. ఆయన మాటల్లోనూ రచనల్లోనూ ఉద్యమాల్లోనూ అదే స్పూర్తి ప్రవహిస్తుంది. అందుకే ఆయన వ్యక్తిత్వం వేలాది మందిలో ధైర్యాన్ని నింపుతుంది. విద్యార్థి ఉద్యమాల చరిత్రలో 1978 నుండి 1982 వరకు సాగిన ఆయన నాయకత్వం ఒక ప్రత్యేక అధ్యాయం. రాడికల్ విద్యార్థి ఉద్యమాలను ( ఆర్ ఎస్ యు ) ప్రజల సమస్యలతో ముడిపెట్టి, విద్యార్థి శక్తిని సామాజిక మార్పు దిశగా నడిపించిన నాయకత్వం ఆయనది. తెలంగాణ నేలపై ప్రశ్నించే గొంతుకలను ప్రతిఘటించే పిడికిళ్లను ఆలోచించే యువతను తీర్చిదిద్దిన ఉద్యమ తరానికి ఆయన ఒక దిక్సూచి. డాక్టర్ గోపీనాథ్ వ్యక్తిత్వంలో ఒక విశేషం ఉంది. పరిస్థితులను చదివే దూరదృష్టి, వ్యవస్థలను అర్థం చేసుకునే విశ్లేషణ, సమాజాన్ని లోతుగా పరిశీలించే చైతన్యం ఆయన ఆలోచనలకు ప్రత్యేక బలం ఇచ్చాయి. అందుకే ఆయన మాటలు చర్చలకు దారితీస్తాయి. ఆయన విశ్లేషణలు ఆలోచనలను కదిలిస్తాయి. ఆయన ప్రశ్నలు వ్యవస్థలను ఆత్మపరిశీలన చేయిస్తాయి. వైద్యుడిగా ఆయన చేతులు వేలాది గుండెలకు భరోసా ఇచ్చాయి. స్పందన హార్ట్ కేర్ సెంటర్ ద్వారా ప్రజలకు అందించిన సేవలు వైద్య రంగంలో ఆయనకు ప్రత్యేక స్థానం తీసుకువచ్చాయి. రోగి బాధను అర్థం చేసుకునే హృదయం, వైద్య విజ్ఞానాన్ని సమాజ ప్రయోజనంతో మేళవించే దృక్పథం ఆయన సేవల మూలసారం. రచయితగా ఆయన కలం కూడా ఉద్యమ జ్వాలను మోసుకువచ్చింది. "నా పొగరు మిమ్మల్ని గాయపరిచిందా? అయితే సంతోషం!", "కులాంకలి", "నా మంచం నా ఇష్టం" వంటి రచనలు పాఠకుల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. ఆయన వాక్యాల్లో కనిపించే పదునూ, జీవితంలో కనిపించే నిబద్ధత ఒకే మూలం నుంచి పుట్టినవి. పూలే--అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషి విశేషం. సామాజిక న్యాయం, సమానత్వం ఆత్మగౌరవం విద్య, ఈ నాలుగు స్తంభాల మీద ఒక చైతన్య సమాజాన్ని నిర్మించాలని ఆయన కలలు కన్నారు. ఆ కలలను కార్యరూపంలోకి తీసుకు రావడానికి నిరంతరం శ్రమిస్తున్నారు, డాక్టర్ ఎం. ఎఫ్. గోపీనాథ్ అంటే ఒక జీవన పాఠం. ఒక ఉద్యమ స్పూర్తి. ఆత్మ గౌరవానికి చిరునామా. ప్రశ్నించే మనస్సుల ఆత్మీయుడు. తెలంగాణ పోరాట సంప్రదాయానికి సజీవ ప్రతిరూపం. కాలం ముందుకు సాగుతుంది. తరాలు మారుతాయి. పరిస్థితులు మారుతాయి. కానీ ఆత్మగౌరవంతో జీవించిన వ్యక్తిత్వాలు ప్రజల జ్ఞాపకాలలో ఉద్యమాల చరిత్రలో సమాజ చైతన్యంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అలాంటి చిరస్థాయి సంతకం - డాక్టర్ ఎం. ఎఫ్. గోపీనాథ్. గుండె డాక్టర్ కి జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో రిటైర్డు రెవెన్యూ ఉద్యోగులు తెలగమళ్ళ గోవిందు రాజ్యాంగ రక్షణ సమితి రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు చిలకబత్తిని కనకయ్య, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీను, తెలంగాణ లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు బద్రునాయక్, కరాటే వేణు, మేకల రవి, ఖమ్మం జిల్లా మాల మహానాడు మీడియా కన్వీనర్ పాగ యోనా తదితరులు డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## కవ్వంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సి ఎం రేవంత్ రెడ్డి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10 :**



మానకొండూరు శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ట్విట్టర్ ద్వారా హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని సీఎం ఆకాంక్షించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్ర అభ్యున్నతికి మరింత సమర్ధవంతంగా సేవలందించాలని సీఎం ఆకాంక్షించారు.

## మీడీయా టు డే కథనంతో కదిలిన అధికారులు


మీడియా టుడే
టేక్ డైవర్షన్ బోర్డులు భారీకేడ్లు ఏర్పాటు చేయాలి
భాజపా మండల అధ్యక్షులు పారెల్లి మహేష్





**చిలుకూరు :జూన్ 10(మీడియా టుడే )**

ఈనెల జూన్ 6వ తారీఖున డైవర్షన్ బోర్డులు, భారికేడ్లు ఏర్పాటు చేయాలి అనే వార్త ప్రస్తుతం కావడంతో చిలుకూరు బేతవోలు రహదారి మధ్యలో ముక్త్యాల కెనాల్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రమాద సూచికలు లేకపో వడంతో ప్రమాదాలు జరుగుతుందని భాజపా మండల అధ్యక్షులు పారేల్లి మహేష్ మీడీయా టు డే త్తో ఆవేదన వ్యక్తం చేయగా ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు గత అర్ధరాత్రి ప్రమాద సూచికలు భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించిన మహేష్ భారతీయ జనతా పార్టీ ఇరిగేషన్ ఈఈ సత్యనారాయణ కి,ఏఈ రామిశెట్టి మానసకి, తక్షణమే స్పందించిన జిల్లా ఇరిగేషన్ మరియు అండ్ బి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి రామినేని నరసింహా వర్మ కొండా శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు ముక్కా భాగ్యరేఖ ఎల్లయ్య ,బేతవోలు గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగె సురేష్,గణపరపు నాగరాజు బూత్ అధ్యక్షులు నునావత్ నరేష్, బాదే మల్లికార్జున్ బానోతు సందీప్ పుట్టపాక నవీన్ మేకపోతుల నవీన్ లిక్కి మహేష్ తదితరులు ఉన్నారు

## గ్రామసభల్లో రైతులకు వ్యవసాయ శాఖ ప్రత్యేక అవగాహన

**- పంటల వైవిధ్యీకరణతో సుస్థిర వ్యవసాయం సాధ్యం -**

**వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ లక్ష్మణరావు.**

**మణుగూరు,జూన్ 09( మీడియా టుడే):**



మున్సిపాలిటీ పరిధిలోని చిన్రాయిగూడెం, అన్నారం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులకు పంటల వైవిధ్యీకరణ అవసరం, యూరియా ఎరువుల వినియోగాన్ని తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సన్నరకాల వరి సాగు ప్రాముఖ్యత, నేల నమూనాల సేకరణ ద్వారా నేల ఆరోగ్యాన్ని తెలుసుకుని సమతుల్య ఎరువుల వినియోగాన్ని పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అధిక రసాయన ఎరువుల వినియోగం వల్ల భూమి సారం తగ్గిపోతుందని, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని, సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే సేంద్రియ ఎరువుల వినియోగం, భూసార పరీక్షలు, సూక్ష్మ పోషకాల వినియోగం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని వివరించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీ పథకాలు, విత్తనాల పంపిణీ, పంటల బీమా, వ్యవసాయ యాంత్రీకరణ పథకాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ లక్ష్మణరావు, వైద్య శాఖ, రెవెన్యూ శాఖతో పాటు ఇతర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.పి.సాధన



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్09**

తాజగా నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన డా.పి.సాధన బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, వైద్య శాఖ కార్యకలాపాలు, రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా తన వంతు కృషి చేస్తూ, సమర్థవంతంగా విధులను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి మనోహర్, డా.నరేందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనబిప్రగతి ప్రణాళికలో భాగంగా జెర్రిపోతులగూడెం

# గ్రామసభ సదస్సులో రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ కార్యక్రమం




**చిలుకూరు జూన్ 10(మీడియా టుడే )**

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెం గ్రామసభ సదస్సులో రోడ్డు భద్రత అరైవ్బిఅలైవ్ కార్యక్రమంలనందు నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రోడ్డు భద్రతా నియమాలు, ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం, సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నామని ఆధునిక పోలీసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పౌరులు సత్ప్రవర్తనతో చట్ట పరిధిలో నడుచుకోవాలని సూచించారు. తగాదాలు,గొడవలు పెట్టుకుంటే కేసుల పాలవుతారని ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.. సమస్యలు ఉంటే సమరస్యంగా పరిష్కరించుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రతలో పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యమున పనిచేస్తుందని అన్నారు, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల గురవ్వకుండా సురక్షితంగా గమ్యం చేరాలని అన్నారు.చిలుకూరు ఎస్ఐ హనుమా నాయక్ మాట్లాడుతూ మన సమాజంలో యువతను గంజాయి లాంటి మాదకద్రవ్యాలు పట్టిపీడిస్తుందని దీనిని క్షేత్రస్థాయిలో నిర్మూలించాల్సిన బాధ్యత అందరికీ ఉన్నదని, గంజాయికి సంబంధించిన సమాచారాన్ని పోలీసువారికి ఇవ్వాలని సూచించారు. ఫోన్లకు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, బ్లూ లింకులు అనుసరించి బహుమతులు ఉన్నాయంటే అత్యాశ పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇచ్చి ఆర్థికంగా నష్టపోవద్దని సైబర్ మోసాలకు గురికావద్దు అని తెలిపారు. ప్రజలు సమస్యలపై ఫిర్యాదును డయల్ 100 కు సమాచారం ఇచ్చిన వెంటనే ఫిర్యాదుదారుల వద్దకే వచ్చి ఇంటి నుండే కేసులు నమోదు చేసి కేసు పత్రాలను ఫిర్యాదుదారులకు బాధితులకు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూగులోతు.లలిత, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌కు సీఎం వచ్చారు.. ఒట్టి చేతులతో వెళ్లారు!

**సమస్యలు పట్టని పర్యటనపై బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ధ్వజం....!!**

**"అభివృద్ధి ఎక్కడ..? ప్రకటనలు ఎక్కడ..? ఉప్పల్ ప్రజలకు మిగిలింది నిరాశే"**

**- జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనం, బస్ టెర్మినల్‌పై నోరు మెదపలేదని విమర్శ**

**ఉప్పల్, జూన్ 10 (మీడియా టుడే ప్రతినిధి):**

ముఖ్యమంత్రి ఉప్పల్ పర్యటనపై బీజేపీ నేత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ.. చివరకు నిరాశే మిగిలిందని విమర్శించారు."ముఖ్యమంత్రి ఉప్పల్‌కు వచ్చారు.. వెళ్లారు.. కానీ ఉప్పల్ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి" అంటూ వ్యాఖ్యానించారు.ఉప్పల్‌కు అత్యవసరంగా అవసరమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం, ఆధునిక బస్ టెర్మినల్ వంటి ప్రధాన సమస్యలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.

**ప్రజల ఆశలపై నీళ్లు....!!**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఉప్పల్ అభివృద్ధికి భారీ ప్రకటనలు వస్తాయని ప్రజలు భావించారని, కానీ చివరకు ఎలాంటి హామీ లేకుండానే పర్యటన ముగిసిందని ప్రభాకర్ అన్నారు."విద్యార్థుల సమస్యలు, ప్రజల రవాణా ఇబ్బందులు, మౌలిక వసతుల కొరత ప్రభుత్వానికి కనిపించలేదా?" అని ప్రశ్నించారు.



**భూముల సమస్యకు పరిష్కారం ఏది?**

ఉప్పల్ బాగాయత్ భూముల సమస్యపై కూడా ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన ప్రభుత్వం మౌనం వహిస్తోందని విమర్శించారు.ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, కేవలం పర్యటనలు, ప్రచారాలతో సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఉప్పల్ అభివృద్ధి కోసం బీజేపీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్, గోంగులూరి శ్రీనివాస్ శర్మ, దేవసాని బాలచందర్, మల్లెల నర్సింగ్ రావు, పి.గోపాల్ గౌడ్, బండారు వెంకట్రావు, మాజీ కార్పొరేటర్లు బండారు శ్రీ వాణి, చేతన బండి పద్మ, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, ఏ.సూరి, యాదగిరి, రాజేందర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, పుప్పాల వెంకటేష్, సతీష్, భరత్ రెడ్డి బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ జారీ

**సర్క్యులర్లు జారీ పట్ల జిల్లా విద్యాశాఖ,ఇంటర్ విద్యాశాఖ అధికారులకు జర్నలిస్టుల కృతజ్ఞతలు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే. రవిబాబు లు సర్క్యులర్ ను జారీ చేశారు. జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లతో కూడిన జర్నలిస్టు బృందం ఈనెల ఐదవ తేదీన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన విషయం తెలిసిందే.. టిజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ బృందం చేసిన విజ్ఞప్తి మేరకు డి ఈ ఓ, డిఐఈ ఓ జిల్లా అధికారులు స్పందించి బుధవారం జర్నలిస్టు ప్రతినిధులకు సర్కులర్లను అందజేశారు. టీయూడబ్ల్యూజే ( టి జే ఎఫ్) జిల్లా కమిటీ జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి మేరకు విద్యాశాఖ అధికారులు సర్క్యులర్లు జారీ చేయటం పట్ల జర్నలిస్టు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మెట్రో ఈవినింగ్ ఎస్ .వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు రేపాక యాదగిరి, ఉల్లోజు రమేష్ , పానకాలరావు,కమిటీ సభ్యులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, రోజా, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## నిఘానేత్రంలో ఆదిలాబాద్ జిల్లా - 300 నూతన సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్

**- ప్రజల భద్రత, నేర నియంత్రణలో సాంకేతికత కీలకం**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్10**



ఆదిలాబాద్ జిల్లాలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాల నియంత్రణ మరియు విచారణను సమర్థవంతంగా నిర్వహించడం కోసం ఏర్పాటు చేసిన 300 నూతన సీసీటీవీ కెమెరాలను రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ బుధవరాం ఉదయం స్థానిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రారంభించారు. మొదటగా స్థానిక పోలీస్ గెస్ట్ హౌస్ నందు జిల్లా సాయుధ సిబ్బంది గౌరవ వందనాన్ని అందుకున్నారు. తార్వత ప్రాంగణంలో ఒక మొక్కను నాటి పచ్చదనం ప్రాముఖ్యతను తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కెమెరాలలో 220 సీసీటీవీ కెమెరాలు గ్రామీణ ప్రాంతాలలో, 80 సీసీటీవీ కెమెరాలు పట్టణ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కెమెరాల ద్వారా ప్రజల రక్షణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, నేరాల నివారణ, నిందితుల గుర్తింపు వంటి అంశాలలో పోలీసు శాఖకు మరింత ధోహదం కల్గనుంధి. సందర్భంగా రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రం లో శాంతి బద్రతల పరిరక్ష కోసం పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ, సీఐడీ, ఏసీబీ డీజీ చారు సిన్హా ఐపీఎస్, మల్టీజోన్-1 ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, అదనపు ఎస్పీ (అడ్మిన్) పి. మౌనిక ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, పట్టణ సీఐ బి. సునీల్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 12 ఏళ్ల బాలికపై లారీడ్రైవర్ అత్యాచారం. అలాగే చంపటానికి డాబా మీదనుండి తోసేసి చంపటానికి ప్రయత్నించిన లారీడ్రైవర్ మహమ్మద్ గౌస్ పాషా ను వెంటనే ఉరి తీయాలి ఇలాంటి కూర మృగాన్ని సమాజంలో తిరగనివ్వకూడదు అలాగే ఆ పాపకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులో చికిత్సకు అవసరమైన భరోసా ఇచ్చినటువంటి మన మంత్రివర్యులు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదములు అలాగే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ కమిటీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం అత్యాచారం చేసిన నిందితుడికి వెంటనే శిక్ష పడే విధంగా బాధ్యత తీసుకోవాలని మంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పొట్ట పింజర వెంకటరత్నం మాదిగ జిల్లా సీనియర్ నాయకులు గంధం జగజీవన్ రావు మాదిగ జిల్లా నాయకులు రాజరత్నం మాదిగ సీనియర్ నాయకులు కుక్కల రాములు మాదిగ మహిళా మండల అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవుడి మాన్యాల కౌలు భూముల బహిరంగ వేలం పాట



**కోదాడ, జూన్ 10( మీడియా టుడే)–:** సీతారామచంద్ర స్వామి దేవస్థానం వ్యవసాయ భూముల కౌలు బహిరంగ వేలం పాటను బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర గ్రామ దేవాలయ ప్రాంగణంలో 2026–27 సంవత్సరమునకు కౌలు గ్రామ పెద్దలు, దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలంపాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో కౌలు రైతులు (1)సర్వే నెం:147, మూడు ఎకరాలను సుల్తాని రామారావు 1,70,000–/ఒక లక్ష 70 వేల రూపాయలు, (2) సర్వే నెం: 148,ఆరు ఎకరాలు నాగుల్ మీరా 3,35,000–/మూడు లక్షల 35 వేల రూపాయలు, (3) సర్వే నెం: 147,రెండు ఎకరాలు సుల్తాన్ ఏడుకొండలు 1,40,000, లక్ష 40 వేల రూపాయలు,(4) సర్వే నెం:276, ఒక ఎకరం ఒక కుంట పీర్ సాబ్ 26,000, ఇరువై ఆరు వేల రూపాయలు,(5) సర్వే నెంబర్ :431,433, రెండు ఎకరాల 39 కుంటలను తూమాటి రామయ్య 1,40,000–ఒక లక్ష40 వేల రూపాయలు కౌలు రైతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ కార్య నిర్వహణ అధికారి తుమ్మల వెంకట చలపతి, గ్రామ రైతులు, గ్రామపెద్దలు, భక్తులు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను పక్కాగా వేరు చేయాలి

**పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి**

**పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి**

**ట్రాఫిక్ నియమాలు పాటించాలి- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రుద్రంగి**

**మండలం మానాలలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10** : ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా పక్కాగా వేరు చేయాలని, పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రుద్రంగి మండలం మానాలలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, ఆయిల్ పామ్, రోడ్డు భద్రత, నియమాలు, గిరిజన సంక్షేమ శాఖ పథకాలు తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మార్చి 6వ తేదీన ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ –2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమశాఖ ఆద్వర్యంలో యువతకు మార్కెట్ లో డిమాండ్ ఉన్న కోర్సులలో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నారని, 18 నుంచి 35 ఏండ్ల లోపు వారు పూర్తి వివరాల కోసం గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. యువత శిక్షణను సద్వినియోగం చేసుకొని.. ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటుతూ.. సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామస్థులందరికీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మానాల గ్రామస్థులంతా ప్రభుత్వ బడికి కే పిల్లలను పంపిస్తామని తీర్మానించడంపై అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు కృషి చేస్తానని, ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, ప్రవేశాలు పెరగాలని పేర్కొన్నారు. మానాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. మొక్కలు నాటాలని.. పచ్చదనం పెంచాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు దూరం చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, అభివృద్ధి పనుల కోసం స్థానిక వనరుల నుంచి ఇసుక తీసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. స్థానిక తాగునీటి సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేస్తున్న కృషిని అభినందించారు. మారుమూల గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభ నిర్వహణ పై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, మిషన్ భగీరథ, పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా మేడిగడ్డ, సుందిల్ల
# అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు చిత్తశుద్ధితో కృషి

**ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత**

**పూడికతీత చేపట్టి నిజాంసాగర్, శ్రీరాంసాగర్ నీటి నిలువ సామర్థ్యం పెంచుతాం**

**కాలువ కట్టలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తక్షణ చర్యలు**

**రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**జాకోరా, చందూర్ ఎత్తిపోతల పథకాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి**

**సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులు క్షేత్రస్థాయిలో పరిశీలన**



**నిజామాబాదు జూన్10 (మీడియా టుడే ప్రతినిధి):** ఉత్తర తెలంగాణ జిల్లాలలోని సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ తదితరులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజర్వాయర్ కు సంబంధించిన వివరాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. 106 కోట్ల రూపాయల వ్యయంతో 7,975 ఎకరాల ఆయకట్టుకు నీరందించే జాకోరా, చందూర్ ఎత్తిపోతల పథకాలను అట్టహాసంగా ప్రారంభించారు. హెలికాప్టర్ లో సిద్దాపూర్ చేరుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్, నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, నిజామాబాద్ అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ తదితరులు హెలిప్యాడ్ వద్ద పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జాకోరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి, పౌర సరఫరాలకు ఎనలేని ప్రాముఖ్యత ఇస్తోందని గుర్తు చేశారు. భూసేకరణ, అటవీ అనుమతులు, ఆర్ అండ్ ఆర్ తదితర వాటి కోసం ప్రభుత్వం రూ. 5వేల కోట్లు కేటాయిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఇందులో భాగంగానే లోయర్ మానేరు, మిడ్ మానేరు డ్యామ్ లు, కడెం ప్రాజెక్టులలో నీటి నిల్వ సామర్థ్యం పెంపొందించేందుకు పూడికతీత చేపడుతున్నామని తెలిపారు. అదే తరహాలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్, ఉత్తర తెలంగాణ జిల్లాలకు అత్యంత కీలకమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో కూడా పూడికతీత చేపట్టి రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పెంపొందిస్తామని ప్రకటించారు. కాలువ కట్టలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి లోపభూయిష్ట నిర్మాణం, డిజైన్ల వల్ల కొన్నాళ్ళకే కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆక్షేపించారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని, అయినప్పటికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో కట్టిన మేడిగడ్డ బ్యారేజి కొన్ని రోజులకే కూలిపోవడం జరిగిందని, కానీ నిజాం నవాబు నిర్మించిన నిజాంసాగర్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించబడిన శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టులు మాత్రం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఎంతో గట్టిగా నిలబడి ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. సిద్దాపూర్ రిజర్వాయర్ పనుల పూర్తి కోసం సవరించిన ప్రతిపాదనల మేరకు అవసరమైన నిధులను తప్పక కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రైతాంగ ప్రయోజనాలు కాపాడడమే పరమావధిగా తమ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని తెలిపారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణలో ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లు కలుపుకుని 295 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. అందులో ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాల ద్వారా 145 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, 48గంటల లోపే రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేస్తూ రూ. 35 వేల కోట్లు చెల్లించామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సైతం రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు.నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 5లక్షల కుటుంబాలలోని 3.25 కోట్ల మందికి ఒక్కొక్కరికి ప్రతీ నెల ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ సలహాదారు, స్థానిక శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటగా తన నియోజకవర్గంలో జాకోరా, చందూర్ ఎత్తిపోతల పోతకాలను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో బాన్సువాడ నియోజకవర్గ రైతులు పంటలు సాగు చేస్తూ, అధిక దిగుబడులు సాధిస్తున్నారని అన్నారు. మొత్తం లక్షా 48 వేల ఎకరాలలో పంటలు పండిస్తున్నారని, 95వేల ఎకరాల ఆయకట్టుకు నిజాంసాగర్ నీరు సమకూరుతోందని తెలిపారు. 30 వేల ఎకరాలకు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు జలాలు అందిస్తున్నామని, నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో లేని మిగతా భూములకు కూడా సాగు జలాలు అందించాలనే కృత నిశ్చయంతో సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే నియోజకవర్గంలో సాగు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సిద్దాపూర్ రిజర్వాయర్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు, ఇంజినీర్ ఇన్ చీఫ్ శ్రీనివాస్, సీ.ఈ శ్రీదేవి, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రశాంత్, సర్పంచ్ సాయిలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతమైన వినికిడి పునరుద్ధరణ చికిత్స




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** పిల్లల్లో వినికిడి లోపం, ముఖ్యంగా పుట్టుకతోనే లేదా చిన్న వయస్సులోనే ఉంటే, మాటల అభివృద్ధి, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, మరియు మొత్తం జీవన నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మైక్రోటియా వంటి పరిస్థితిల్లో బయటి చెవి సరైన రీతిలో అభివృద్ధి చెందకపోవడం వల్ల వినికిడి లోపం ఏర్పడుతుంది. ఈ సమస్యను సమయానికి గుర్తించి చికిత్స చేయకపోతే, పిల్లల భాషా అభివృద్ధి ఆలస్యమవడంతో పాటు వారి విద్యా, సామాజిక అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది.ఆధునిక ఈఎన్టీ వైద్యంలో బీసీ కన్డక్షన్ హియరింగ్ ఇంప్లాంట్స్ (ఓసియా వంటి పద్ధతులు) ఎంతో సమర్థవంతమైన పరిష్కారాలుగా నిలుస్తున్నాయి. ఈ విధానంలో శబ్ద తరంగాలను నేరుగా అంతర్గత చెవికి పంపించడం ద్వారా బయటి లేదా మధ్య చెవిలో ఉన్న లోపాలను అధిగమించి వినికిడి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.కల్వకుర్తికి చెందిన 8 ఏళ్ల బాలికకు చిన్ననాటి నుంచి కుడి చెవిలో వినికిడి లోపం ఉండగా, మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా చికిత్స అందించారు. పరీక్షల అనంతరం ఆమెకు 'రైట్ మైక్రోటియా విత్ హియరింగ్ లాస్' అని నిర్ధారించగా, వైద్యులు శస్త్రచికిత్సను సూచించారు.అత్యాధునిక శస్త్రచికిత్సుడా. రఘు కుమార్ ఎస్.సి.హెచ్ (కన్సల్టెంట్ ఈఎన్టీ సర్జన్) ఆధ్వర్యంలో 13--02--2026న బాలికకు రైట్ బోన్ కన్డక్షన్ హియరింగ్ ఇంప్లాంట్ (ఓసియా 300) శస్త్రచికిత్సను సాధారణ మత్తులో (జనరల్ అనేస్తేసినా ) విజయవంతంగా నిర్వహించారు.శస్త్రచికిత్స ముఖ్యాంశాలు: ఆధునిక ాూ×ూ 300 హియరింగ్ ఇంప్లాంట్ అమరిక మినిమల్లీ ఇన్వేసివ్ (స్వల్ప శస్త్రచికిత్స) విధానం కన్డక్షన్ ద్వారా వినికిడి పునరుద్ధరణఈ శస్త్రచికిత్స ఎటువంటి అంతర్గత సమస్యలు లేకుండా విజయవంతంగా పూర్తయింది.శస్త్రచికిత్స అనంతర సంరక్షణ శస్త్రచికిత్స అనంతరం బాలికకు సమగ్ర వైద్య పర్యవేక్షణలో కింద పేర్కొన్న చికిత్సలు అందించారు: ఐవి ద్రవాలు (ఌష్ట ఫ్లూయిడ్స్ ), యాంటీబయాటిక్స్, మరియు నొప్పి నివారణ మందులునిరంతర పర్యవేక్షణ, సహాయక చికిత్స పోస్ట్–ఆపరేటివ్ దశ ాజావుగా సాగి, బాలిక ఆరోగ్యం మెరుగుపడింది. అనంతరం బాలికను స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి, ఫాలోఅప్ కోసం సూచనలు ఇచ్చారు.వైద్యుల అభిప్రాయాలు"మైక్రోటియా మరియు కన్డక్టివ్ హియరింగ్ లాస్ ఉన్న పిల్లల్లో ఓసియా వంటి బోన్ కన్డక్షన్ ఇంప్లాంట్లు అత్యంత సమర్థవంతమైన పరిష్కారం. ముందస్తు జోక్యం ద్వారా వినికిడి మెరుగుపడటంతో పాటు, మాటల మరియు భాష అభివృద్ధికి ఇది కీలకంగా సహాయపడుతుంది. ఈ కేసులో సమయానికి శస్త్రచికిత్స చేయడం వల్ల బాలికకు మెరుగైన వినికిడి మరియు భవిష్యత్ అభివృద్ధికి మంచి అవకాశం లభించింది."ఈ కేసు ప్రాధాన్యత– పిల్లల్లో వినికిడి లోపాన్ని ముందుగానే గుర్తించడం అవసరం.--- మైక్రోటియా కేసుల్లో ాూ×ూ ఇంప్లాంట్ల ప్రభావం.--- ఆధునిక ఈఎన్టీ శస్త్రచికిత్సల ప్రాముఖ్యత.--- మాటల, భవిష్యత్ అభివృద్ధి మెరుగుదలలో కీలక పాత్ర.యశోద ఆసుపత్రి యాజమాన్యం స్పందనఈ కేసు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక ఈఎన్టీ వైద్య సేవలు, నిపుణుల శస్త్రచికిత్స నైపుణ్యం, మరియు రోగి–కేంద్రిత వైద్య విధానానికి నిదర్శనమని యాజమాన్యం పేర్కొంది. క్లిష్టమైన పిల్లల వినికిడి సమస్యలను కూడా అత్యున్నత ప్రమాణాలతో చికిత్స చేసే సామర్థ్యం ఆసుపత్రి ప్రత్యేకతగా వారు తెలిపారు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, ఆధునిక నిర్ధారణ సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల సమన్వయం ఈ విజయానికి కారణమని వెల్లడించారు.మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికత, నిపుణుల బృందంతో పిల్లల్లో వినికిడి లోపాలను సమర్థవంతంగా చికిత్స చేస్తున్నామని తెలిపారు. ముందస్తు చికిత్స ద్వారా పిల్లల భవిష్యత్ అభివృద్ధిని మెరుగుపరచడం తమ లక్ష్యమని స్పష్టం చేశారు

# అనుభవ వైద్యుల సంఘం నుంచి సభ్యుడి బహిష్కరణ



**మందమర్రి / మీడియా టుడే,జూన్ 10 2026 :** మందమర్రి పట్టణ ఆర్.ఎం.పి--పి.ఎం.పి అనుభవ వైద్యుల సంఘానికి చెందిన సభ్యుడు తాటికొండ రవికుమార్‌ను సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.సంఘం క్రమశిక్షణా నియమావళిని ఉల్లంఘించడంతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యవర్గ సభ్యులపై అసభ్యకరమైన, అవమానకరమైన పదజాలంతో దూషించి సంఘ ప్రతిష్ఠకు భంగం కలిగించినందున కార్యవర్గం ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఇకపై తాటికొండ రవికుమార్‌కు సంఘంతో ఎటువంటి సంబంధం లేదని, సంఘం తరపున మాట్లాడే లేదా ప్రాతినిధ్యం వహించే అధికారం కూడా లేదని స్పష్టం చేశారు.ఈ మేరకు సంఘ అధ్యక్షులు, కార్యదర్శి గోనె గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, గౌరవ అధ్యక్షులు చింతల పోశం, కట్ల శ్రీనివాస్‌తో పాటు గాజుల శంకర్, ఏ. లక్ష్మణ్, బి. జనార్ధన్, తిప్పని శ్రీనివాస్, ఎండి మతీన్ ఖాన్, ఎస్.ఏ. ఖాన్, గోనె సత్యం, గందం శ్రీనివాస్, కుక్కల శ్రీనివాస్, అరె రాజేశం తదితరులు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# నిందితున్ని కటినంగా శిక్షించాలి

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం నగరం 58 వ డివిజన్ కు చెందిన ఆల్ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో చిన్నారి పాపకు జరిగిన దారుణ సంఘటనకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించటం జరిగింది. రౌడీ షీటర్ గౌస్ పాషా చేసిన కిరాతక దారుణ చర్య సభ్యసమాజం తలదించుకునేలా చేసిందనీ వాడిని కటినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు జిల్లా శెట్టి రంగారావు, సిపిఎం 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, సిపిఐ నాయకులు బోడ వీరన్న,58 వ డివిజన్ ఆల్ పార్టీల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి,నల్లమల వేణు,చాగంటి రామక్రిష్ణ, నాంపల్లి శంకరయ్య, పాలడుగు నాగేశ్వరావు,మాదినేని సీతయ్య,సత్యనారాయణ, రాంబాబు, నరసింహరావు, రామాచారి, కృష్ణచారి, ఉపేందర్ మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ సమీక్షా సమావేశం

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**



బుధవారం రోజు ఐ డి ఓ సి లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మన జిల్లాలో పనిచేస్తున్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ మరియు స్పెషల్ ఎడ్యుకేటర్లకు సమీక్ష సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులందరికీ సాధారణ విద్యార్థులతో సమాన విద్యా అవకాశాలను అందించి వారు అన్ని రంగాల్లో రాణించే విధంగా మీరందరూ కృషి చేయాలని ఆదేశించారు. అదే విధంగా భవిత సెంటర్లలో సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందుతున్న ఎన్ టైటిల్మెంట్స్ అన్నింటి గురించి వారి తల్లిదండ్రులకు వివరించి భవిత సెంటర్లో నమోదయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. స్పెషల్ ఎడ్యుకేటర్లందరు తమ తమ క్లస్టర్ పరిధిలో ఉన్న సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థులను గుర్తించి వారందరూ కూడా సాధారణ విద్యార్థులతో విద్య నేర్చుకోవడానికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిఎంవో సుధాకర్ రెడ్డి, ఎఎంఓ శ్రీనివాస్, స్పెషల్ ఎడ్యుకేటర్లు, ఐఈఆర్పీలందరూ పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుమారునికి చికిత్స కోసం ఆర్థిక సహాయం

**-చేయూత అందించిన టి.జె.ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

వి ఫైవ్ కోఆర్డినేటర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జ్ కే. వెంకటేశ్వర్లు ( కే. వి) కుమారునికి శస్త్ర చికిత్స కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా కమిటీ చేయూత అందించింది. కే. వి. కుమారునికి తీవ్ర అనారోగ్య సమస్య తలెత్తి వెన్నుముక్కకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు బుధవారం ఖమ్మంలో జర్నలిస్టు కెవికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈసందర్భంగా వారు స్పందిస్తూ.. టీయూడబ్ల్యూజే (టి జే ఎఫ్) జిల్లా కమిటీ బాధిత జర్నలిస్టు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కష్టకాలంలో ఉన్న జర్నలిస్టులకు ఆర్థిక సహకారాన్ని ఇప్పటికే అనేకమందికి తమ యూనియన్ పక్షాన సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నాయకులు కళ్యాణ్, జక్కుల వెంకటరమణ, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత వికారాబాద్ లక్ష్యంగా ‘అలైవ్ - అరైవ్’ అవగాహన సదస్సు

**హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి -- రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలి: ఐజీపీ షానవాజ్ ఖాసిం**

**వికారాబాద్ మీడియా టుడే, జూన్ 10:**





99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక, గ్రామ సభలలో భాగంగా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ‘అలైవ్ -- అరైవ్’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్టీ జోన్-2 ఐజీపీ శ్రీ షానవాజ్ ఖాసిం ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజీపీ షానవాజ్ ఖాసిం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి కుటుంబం బాధ్యత తీసుకోవాలని, ‘నో హెల్మెట్ -- నో ఎంట్రీ’, ‘నో డ్రంక్ అండ్ డ్రైవ్’ వంటి నిబంధనలను కఠినంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ గమ్యం కంటే ప్రాణాల రక్షణ ముఖ్యమని, గ్రామాల్లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా కమిటీలు ప్రమాదాల తగ్గింపులో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామానికి ‘అలైవ్ -- అరైవ్’ కార్యక్రమాన్ని విస్తరిస్తామని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. అనంతరం సురక్ష మిత్ర లోగోలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, ప్రజలకు ఉచిత హెల్మెట్ల పంపిణీతో పాటు రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుప్తనిధుల పేరుతో మోసం.. బాధితులపై తప్పుడు ప్రచారం చేశారంటూ మహిళల ఆరోపణ



**హైదరాబాద్ నెట్వర్క్ ఇంచార్జి జూన్ 10,మీడియా టుడే.**


ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మహిళలు తమను గుప్తనిధుల వ్యవహారంలో అనవసరంగా నిందిస్తూ పరువు నష్టం కలిగించారని ఆరోపించారు. ఈ మేరకు షమీనా, రజియా అనే మహిళలు తమపై జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ న్యాయం చేయాలని కోరుతు న్నారు. వారి కథనం ప్రకారం, కొంతకాలం క్రితం ఒక వ్యక్తి గుప్తనిధులు లభిస్తాయంటూ నమ్మబలికి పూజలు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పి పెద్ద మొత్తంలో నగదు, బంగారు తాళిబొట్లు తీసుకున్నాడని తెలిపారు. ప్రారంభంలో అతని మాటలను నమ్మిన తాము తర్వాత అనుమానంతో వివరాలు ఆరా తీసినప్పుడు మోసపోయినట్లు గ్రహించామని పేర్కొన్నారు. తమ వద్ద నుంచి తీసుకున్న నగదు, ఆభరణాలు తిరిగి ఇవ్వకుండా, విషయం బయటపడుతుందనే భయంతో తమపైనే తప్పుడు ఆరోపణలు చేసి సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేశారని వారు ఆరోపించారు. అసంపూర్ణ సమాచారం, ఆడియో రికార్డింగ్‌లు, నిర్ధారణ కాని వివరాల ఆధారంగా తమను ప్రజల ముందే నిందితులుగా చిత్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా తమ కుటుంబ సభ్యుల ఫోటోలు, వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వల్ల తీవ్ర మానసిక వేదనకు గురయ్యామని తెలిపారు. కేసు విచారణ పూర్తికాకముందే తమను దోషులుగా చూపించడం అన్యాయమని, ఇది తమ వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించిందని పేర్కొన్నారు. తమపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని, కేవలం ప్రచారాల ఆధారంగా తమను లక్ష్యంగా చేసుకున్నారని వారు ఆరోపించారు. నిజానిజాలు వెలుగులోకి వచ్చే వరకు ఓర్పుతో వ్యవహరించామని, ఇకపై తమ పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నామని. తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలికితీయాలని, మోసానికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. అలాగే అసత్య ప్రచారం వల్ల నష్టపోయిన తమకు న్యాయం చేయాలని షమీనా, రజియా విజ్ఞప్తి చేశారు. “వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలు ఉంటే వాటిని చట్టబద్ధంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది. కానీ కుటుంబ సభ్యుల ఫోటోలు, వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో ప్రచారం చేసి పరువు నష్టం కలిగించడం ఏ విధంగానూ సమంజసం కాదు” అని వారు పేర్కొన్నారు. ఈ ఘటన ప్రస్తుతం ఏటూరునాగారం మండలంలో చర్చనీయాంశంగా మారింది. పోలీసుల దర్యాప్తు అనంతరం పూర్తి వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# హైదరాబాద్ ఉప్పుగూడలోని విగ్నాన్ మోడల్ హైస్కూల్ పై ఫిర్యాదు

**- నర్సరీ విద్యార్థిని పట్ల దుర్వ్యవహారం మరియు నిర్లక్ష్య వైఖరి గురించి.**

**హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులకు తల్లితండ్రుల ఫిర్యాదు**

**మీడియా టుడే ను ఆశ్రయించిన పేరెంట్స్ - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**



To
The Education Department,
Subject: Complaint Against Vignan model school, Uppuguda for misconduct and ill-treatment of a nursery student.
Respected sir/madam,
I am writing to bring to your attention a serious concern regarding my daughter, who is currently studying in nursery at Vignan model school, Uppuguda.



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 10:**

మా కుమార్తె జె. శ్రీనికా (నర్సరీ) ఉప్పుగూడ హనుమాన్ నగర్ లో ఉన్న విగ్నాన్ మోడల్ హైస్కూల్ లో నర్సరీ చదువుతోంది. ఆమెకు సంబంధించిన ఒక తీవ్రమైన అంశాన్ని బాధ్యత గల తల్లితండ్రులుగా మేము జె.శ్రీ సాయి హరికిరణ్ (తండ్రి),జె. రవళిక (తల్లి)హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తేది 20-04-2026 న తీసుకెళ్లడం జరిగింది. ఈరోజు వరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. 20-04-2026 తేదీన మా కుమార్తె రిపోర్ట్ కార్డ్ తీసుకోవడానికి తల్లి జె. రవళిక పాఠశాల వెళ్లినప్పుడు, స్కూల్ అడ్మిన్ సిబ్బంది (శ్రీమతి స్వప్న) రిపోర్ట్ కార్డ్ అందజేసి, ఎటువంటి సరైన కారణం లేదా వివరణ ఇవ్వకుండా మా కుమార్తెను పాఠశాల నుండి తీసుకెళ్లాలని సూచించారు. ఈ విధమైన ప్రవర్తన పూర్తిగా అనుచితమైనది మరియు ఆమోదయోగ్యం కానిది. అంతేకాకుండా, గతంలో ఒక ఉపాధ్యాయురాలు మా కుమార్తెపై శారీరకంగా దాడి చేసిన సంఘటనను కూడా మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఆ సమయంలో ఆమె ముఖంపై ఉపాధ్యాయురాలి వేళ్ల గుర్తులు స్పష్టంగా కనిపించాయి. ఈ విషయంపై మేము పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించినప్పుడు, వారు బాధ్యతా రాహిత్యంగా స్పందించి మా ఆందోళనలను సరైన విధంగా పరిష్కరించలేదు. ఇంకా, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవర్తన కూడా అత్యంత అవృత్తిపరమైనది మరియు అవమానకరమైనది. ఆమె అహంకారపూరితమైన మరియు అనుచితమైన భాషను ఉపయోగిస్తూ, “మీరు ఎవరికి కావాలంటే వారికి ఫిర్యాదు చేసుకోండి, నాకు ఎలాంటి సమస్య లేదు” అని సిబ్బంది, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో వ్యాఖ్యానించారు .బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి నుండి ఇటువంటి ప్రవర్తన చాలా ఆందోళనకరమైనది. ఇలాంటి వాతావరణం చిన్నపిల్లల భద్రతకు మరియు మానసిక వికాసానికి హానికరంగా ఉంటుంది. అందువల్ల హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా పరిగణించి, పాఠశాల యాజమాన్యం మరియు సంబంధిత సిబ్బంది దుర్వ్యవహారంపై తగిన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, విద్యార్థుల భద్రత, గౌరవం మరియు సంక్షేమాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. తేది 13-05-2026 నాడు ~x~ పిటిషన్ హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో ఇవ్వడం జరిగింది. ఈరోజు వరకు కూడా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు... స్పందన కోసం తల్లితండ్రులు వేచి చూస్తున్నాము అని అన్నారు.

## గోపరాజుపల్లి గ్రామంలో “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు” కార్యక్రమం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 10**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ సమావేశం గ్రామ సర్పంచ్ సలిగంజి పృథ్వి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి మరియు సీజనల్ వ్యాధుల గురించి అలాగే గ్రామంలో మొక్కల పెంపకం చేయవలసిందిగా మరియు





తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామంలో యువకులు మత్తు పదార్థాల బానిసవకుండా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ పోలబోయిన లింగస్వామి వార్డు మెంబర్లు గాజుల లక్ష్మమ్మ,పాలకూర్ల బాలమ్మ,మంటుపల్లి నరేష్, సంగిశెట్టి సంతోష, కట్ట సుప్రజ, పంచాయతీ సెక్రటరీ పబ్బు నవనీత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ మణెమ్మ, లైన్మెన్ జహంగీర్, వి బి కే మేడి లక్ష్మి, గ్రామ నాయకులు గ్రామ ప్రజలు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాదులు : ఎంపీ రఘురామిరెడ్డి

**- రాబోయే ఎన్నికల్లో బీఎల్ఏల పాత్ర కీలకం : తోట దేవి ప్రసన్న**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 10(మీడియా టుడే):**

కొత్తగూడెంలోని క్లబ్‌లో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ, ఢిల్లీలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న పోరాటం బూత్ స్థాయిలో విజయవంతం కావాలని, ఒక్కో బీఎల్ఏ ఒక్కో సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల కుట్రలు, దొంగ ఓట్లు, డబ్బు ప్రలోభాలను తిప్పికొట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల



తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలను ఫారం-6, 7, 8 ద్వారా వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. బీఎల్వోలతో సమన్వయం చేసుకుని ప్రతి బూత్‌లో వంద శాతం పోలింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బీఎల్ఏలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా కాంగ్రెస్ కమిటీ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జీజీహెచ్ మహబూబ్‌నగర్ కాన్ఫరెన్స్ హాల్ నందు సీపీఆర్ అవగాహన కార్యక్రమం



మహబూబ్నగర్ **మీడియా టుడే ప్రతినిధి**

:ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీరా ఆధ్వర్యంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఆర్ యొక్క ప్రాముఖ్యత, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే విధానాలపై సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే సీపీఆర్ నిర్వహణకు సంబంధించిన ప్రాయోగిక శిక్షణను ,వైద్యులకు , ఇంటర్న్ షిప్ వైద్యులకు మరియు ఆసుపత్రి సిబ్బంది కి డాక్టర్ మహేశ్వర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓలు, ఎంబీబీఎస్ విద్యార్థులు, ఇంటర్న్ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొని శిక్షణ పొందారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించి ప్రాణాలను రక్షించడంలో సీపీఆర్ నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

మీడియా టుడే
గురువారం, జూన్ 11, 2026

## మహిళ ఆత్మ గౌరవానికి భంగం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు, చేసి రిమాండ్ కు తరలింపు

### ఎస్ఐ సిరిసిల్ల అశోక్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10 : గత ఆదివారం 7 జూన్ 2026 రోజున రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామం రణం పోషవ్వ మరియు ఆమె కూతుర్లు ఆరు బయట మంచం వేసుకొని కూర్చుండగా అదే గ్రామానికి చెందిన జోగు మల్లేశం బూతు మాటలు తిట్టగా ఎందుకు తిడుతున్నావని అడిగినందుకు జోగు మల్లేశం భార్య రాజవ్వ మరియు అతని కుమారుడు జోగు సందీప్ అను వ్యక్తులు , రణం పోచవ్వ కూతురు అయిన రణం రేణుక ను ఒక మహిళ అని చూడకుండా బూతు మాటలు తిట్టి ఇటుక రాయితోటి కొట్టి అలాగే ఒక మహిళ ఆత్మ గౌరవానికి భంగం కలిగించే విధంగా ఆమె వేసుకున్న నైటీని చింపివేసి బెదిరింపులకు పాల్పడినట్లు పిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసుకొని మహిళ ఆత్మ గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించిన జోగు సందీప్ వయసు 30 , బుధవారం రోజు అరెస్ట్ చేసి జ్యుడిషల్ ముందు హాజరు పరచి రిమాండ్ కు పంపడం జరిగింది. మహిళలకు , చిన్న పిల్లలను పైన నేరాలను తీవ్రంగా పరిగణించడమే కాకుండా వారి ఆత్మ గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకొబడుతాయి అని ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్, తెలిపారు

## మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా కంఠరెడ్డి తిరుపతి రెడ్డి 58వ జన్మదిన వేడుకలు..



మెదక్ జిల్లా మీడియా టుడే 10

మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంఠరెడ్డి తిరుపతి రెడ్డి 58వ జన్మదిన వేడుకలు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.అనంతరం మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఏడుపాయల వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని కంఠరెడ్డి.తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన కంఠరెడ్డి తిరుపతి రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.అనంతరం జరిగిన జన్మదిన వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉంటూ ఎలాంటి హోదా, పదవి లేకుండానే ప్రజల కోసం పనిచేస్తున్నానని తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు, కార్యకర్తల అండదండలు తనకు ఎంతో బలాన్నిస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని,కెసిఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజాక్షేత్రంలో నిరంతరం పనిచేస్తానని అన్నారు.అమ్మవారి సాక్షిగా చెబుతున్నానని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకు మెదక్ నియోజకవర్గాన్ని విడిచిపెట్టనని కంఠరెడ్డి తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాసేవే తన లక్ష్యమని, ప్రజల కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

## రాష్ట్ర డీజీపీ సి.విఆనంద్ ను ఘనంగా సన్మానించినా ఆదిలాబాద్ మార్కెట్ కమిట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి


మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్10



ఆదిలాబాద్ జిల్లాలో తొలిసారిగా పర్యటనలో పర్యటనలో బాగంగా వివిధ కార్యక్రమల్లో రాష్ట్ర డీజీపీ సి.విఆనంద్ పాల్గొన్నారు.ఆదిలాబాద్ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు మరియు ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ కలెక్టర్ చౌక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ బుధవరాం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి డిజిపికి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలాకొన్నా సమస్యలను డిజిపి కి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) సురేందర్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపుల నర్సయ్య తదితర ప్రజా ప్రతినిధులు, వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్సైలు దేవేందర్ రావుల, మనీష్, పోలీసు అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హలో ఉపసర్పంచ్ .. చలో జూన్ 25 న , హైదరాబాద్..

### సిరిసిల్ల జిల్లా ఉప సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పిలుపు



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10 : ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణ,ఆత్మగౌరవ సాధన కోసం రాష్ట్రంలోని ఉపసర్పంచులంతా ఐక్యంగా ముందుకు రావాలని జిల్లా అధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పిలుపునిచ్చారు బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .ఉపసర్పంచుల హక్కులకు భంగం కలిగించే చర్యలను సహించబోమని, అవసరమైతే న్యాయపరమైన పోరాటంతో పాటు ఉద్యమాలకు కూడా సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ నెల 25న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న “హలో ఉపసర్పంచ్.. చలో హైదరాబాద్” సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉపసర్పంచులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండలంలోని పలువురు ఉపసర్పంచులు పాల్గొన్నారు

# వికారాబాద్ రక్షణ నేత్రం” ప్రారంభం

**- జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ నిఘా బలోపేతం**

**ప్రజల భాగస్వామ్యంతో సాంకేతిక పోలీసింగ్‌కు శ్రీకారం**

**- మొమిన్‌పేట్‌లో 110 సీసీటీవీ కెమెరాల ప్రారంభం**



వికారాబాద్ జిల్లా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల నివారణ, ఛేదనను వేగవంతం చేయడం లక్ష్యంగా రూపొందించిన “వికారాబాద్ రక్షణ నేత్రం” జిల్లా స్థాయి సీసీటీవీ బలోపేతం మరియు విస్తరణ కార్యక్రమాన్ని నేడు మొమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గౌరవ మల్టీ జోన్-2 ఐజీపీ శ్రీ షానవాజ్ ఖాసీం గారు, జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారీ గారు, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఖూూ గారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 110 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐజీపీ శ్రీ షానవాజ్ ఖాసీం గారు మాట్లాడుతూ ఆధునిక పోలీసింగ్‌లో సీసీటీవీ నిఘా వ్యవస్థ కీలకమని, గ్రామాలు, పట్టణాల్లో ప్రతి ముఖ్య ప్రాంతాన్ని పర్యవేక్షణలోకి తీసుకురావడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను వేగంగా గుర్తించవచ్చని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అమలవుతున్న “వికారాబాద్ రక్షణ నేత్రం” కార్యక్రమం ఆదర్శవంతమైన ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారీ గారు మాట్లాడుతూ ప్రజల భద్రత అందరి బాధ్యత అని, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రతి గ్రామాన్ని “సురక్షిత గ్రామం”గా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు మాట్లాడుతూ “మన గ్రామం -- మన భద్రత” అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ నెట్‌వర్క్‌ను విస్తరించనున్నామని తెలిపారు. ప్రధాన రహదారులు, జిల్లా సరిహద్దులు, ప్రమాదకర ప్రాంతాల్లో ాూచీూ= కెమెరాలు ఏర్పాటు చేసి వాహనాల ట్రాకింగ్, దొంగిలించిన వాహనాల గుర్తింపు, హిట్ అండ్ రన్ కేసుల దర్యాప్తును మరింత సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కవరేజీ పెరగడం, నేరాల నివారణ, రోడ్డు భద్రత మెరుగుపడటం, ప్రజల భాగస్వామ్యం పెరగడం, సాంకేతిక ఆధారిత పోలీసింగ్ మరింత బలోపేతం కావడం వంటి ప్రయోజనాలు కలుగనున్నాయని అధికారులు తెలిపారు.

# “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



**నిజామాబాదు జూన్10 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆటో , లారీ , అంబులెన్స్ , గూడ్స్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమంలో ఐజిపి (పి ఓ ఎల్ ) గజరావ్ భూపాల్ పాల్గొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ , రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో నేడు నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “అరైవ్ అలైవ్” (ాూలీతీఱఙవ ాూశ్రీఱఙవ) కార్యక్రమం నిజామాబాద్ నగరంలో శ్రీరామ గార్డెన్స్ లోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, వాణిజ్య వాహనాల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి అండ్ ఎల్ డాక్టర్ గజరావు భూపాల్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా మొత్తం కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. రహదారులపై ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించడం సాధ్యమవుతుందని అన్నారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని , అతివేగం , నిర్లక్ష్య డ్రైవింగ్ , మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ప్రత్యేకించి ఆటో లారీ డ్రైవర్లు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడపాలని , అధిక లోడ్‌తో ప్రయాణించకూడదని , నిర్దేశిత వేగ పరిమితులను పాటించాలని , అలసటతో లేదా నిద్రమత్తులో వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనాల ఫిట్‌నెస్ , బ్రేకులు , టైర్లు , లైట్లు తదితర అంశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయించుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలలో అధికముగా ద్విచక్ర వాహనాదారులు మరణిస్తున్నారని , పాదాచారులు కూడా ఎక్కువ మొత్తంలో రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని తెలియజేశారు.నిజామాబాద్ జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణ కోసం నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఎంతో కృషి చేస్తుందని ఇదేవిధంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు , ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు , ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత , అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై డ్రైవర్లకు వివరించారు. అలాగే హెల్మెట్ , సీట్‌బెల్ట్ వినియోగం , మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు.నిజామాబాద్ పోలీస్ శాఖ ప్రజల ప్రాణాల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని , రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ రహదారి భద్రతను తన వ్యక్తిగత బాధ్యతగా భావించి నిబంధనలు పాటిస్తేనే ప్రమాద రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం కంటి పరీక్షలు మరియు చెవి పరీక్షలు క్యాంపు నిర్వహణను ప్రారంభించారు.తదుపరి హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, ఐపిఎస్., నిజామాబాద్ ఏసిపి బి ప్రకాష్ యాదవ్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి రమేష్ రాథోడ్ , ఎన్.ఎస్.సి సెక్రెటరీ శ్రీమతి డాక్టర్ కవిత రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సిఐలు , ఎస్ హెచ్ ఓ లు , ఎస్సైలు , ఐ రాడ్ జిల్లా మేనేజర్ శ్రీ హర్ష , లయన్స్ క్లబ్ డాక్టర్లు , ప్రభుత్వ హాస్పటల్ డాక్టర్లు , ట్రాఫిక్ పోలీసులు , రవాణాశాఖ ప్రతినిధులు , ఆటో యూనియన్ సభ్యులు , లారీ యజమానులు , డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎల్ వి నో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 10**

వాతావరణ శాఖ సూచన మేరకు ఎల్ ని నో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నయ పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి హసీనా భాను అధ్యక్షతన జరిగిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాలు ప్రకారం జిల్లాలో 4,6,8,10 తేదీలలో అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో గ్రామసభలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో విజయవంతంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తి ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అవగాహన కార్యక్రమాలలో ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ ని కూడా తీసుకుంతున్నామని తెలిపారు. వాతావరణ శాఖ సూచన మేరకు ఎల్ నినో ప్రభావం ఉన్నందున వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రణాళిక ప్రకారం రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని రైతులు సహకరించాలని తెలిపారు. వాతావరణ శాఖ సలహాలు సూచనలు పాటించడం వల్ల వ్యవసాయంలో మెళకువలు పాటించాలని తెలిపారు. అలాగే అధికంగా యూరియా వినియోగించకుండా నానో యూరియా వినియోగించేలా రైతులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నానో యూరియా వలన తక్కువ మోతాదులో ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు. ఎన్నికల సంగం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు సవరణ జూన్ 15 నుండి జరుగుతున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో జరిగిందని ఇప్పుడు ప్రస్తుతం మన జిల్లాలో జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి బూతు స్తాయి అధికారులు వస్తారని ఓటర్లు వివరాలను ఇవ్వాలని తెలిపారు. ఓటరు జాబితాలో ఏవైనా సలహాలు సూచనలు అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్ కు లిఖితపూర్వకంగా అందజేయాలని తెలిపారు.మీ సమస్యలను ఆయా శాఖల అధికారులు దృష్టికి తీసుకెళ్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.వృత్తి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నమని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పై మరింత ఫోకస్ పెడుతున్నట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు యంత్రాంగం సహకారంతో సంక్షేమ పథకాలు అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు,ఆర్డీఓ రవీందర్, తహసిల్దార్ సత్యనారాయణస్వామి,ఎంపీడీవో రవీంద్రనాథ్,వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీ పాల్, సిడిపిఓ రాధిక, పిఆర్ డిఈ సాయిలు, వైద్యాధికారి సుష్మిత, అటవీశాఖ ఎఫ్డిఓ రవి, విద్యుత్తు,ఇతర శాఖల అధికారులు ఉప సర్పంచ్ శిరీష,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌డ్రగ్స్ బాధితులను నేరస్తులుగా కాదు, బాధితులుగానే చూస్తాం

**మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్**

**డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా యువతకు కొత్త జీవితం**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 10 2026:** ఈగల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మంచిర్యాల పోలీసుల ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం, సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలో డ్రగ్స్ అనే సామాజిక మహమ్మారిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వ్యసనం కారణంగా అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయని గుర్తించిన ప్రభుత్వం,డ్రగ్స్ నిర్మూలనను ఉద్యమ స్థాయిలో చేపట్టాలని నిర్ణయించిందన్నారు.నగరాలతో పాటు గ్రామీణప్రాంతాల్లో కూడా గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతోందని, దీనివల్ల యువత భవిష్యత్తు, కుటుంబాల జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు.ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ పోలీస్ శాఖలో ప్రత్యేకంగా “ఈగల్” విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా స్థానిక పోలీస్ యంత్రాంగానికి కూడా డ్రగ్స్ నియంత్రణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.డ్రగ్స్‌కు బానిసైన వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి, ప్రత్యేక వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి గ్రామసభల ద్వారా ప్రజలకు డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.మంచిర్యాల జిల్లాలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మంచిర్యాల జిల్లాలోని డి-అడిక్షన్ సెంటర్ ద్వారా ఇప్పటికే సుమారు 30 మంది చికిత్స పొంది, మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడి సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చారని తెలిపారు. చికిత్స పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేసి సమాజంలో మంచి పౌరులుగా నిలిచేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.డ్రగ్స్ సేవించే వారిని వైద్యులు,పోలీసులు నేరస్తులుగా కాకుండా బాధితులుగా చూస్తారని,వారికి వైద్య చికిత్స, కౌన్సెలింగ్ ద్వారా కొత్త జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని డీసీపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్‌రావు,రాష్ట్ర ఈగల్ బృందం సభ్యులు,పోలీసు సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10 :** ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, వారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం ఆయన జన్మదిన వేడుకలు రేణికుంట టోల్‌గేట్ సమీపంలోని మన ఫార్మ్ కన్వెన్షన్‌లో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపగా, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను నెరవేర్చడమే తన ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు తనకు ఇచ్చిన మద్దతు, విశ్వాసం తనకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరవేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తానన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, అందరి భాగస్వామ్యంతో మానకొండూర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి రమేశ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బొడ్డు సునిల్, లింగాల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ రెడ్డి, ఒగ్గు దామోదర్, జిల్లా పార్టీ నాయకులు నందగిరి రవీంద్రచారి, దావు సంపత్ రెడ్డి, గట్టు తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్లు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, నాంపెల్లి తిరుపతి, టెంపుల్ చైర్మన్లు కోరం రాజిరెడ్డి, జెల్ల ప్రభాకర్, అంతగిరితోపాటు మండల సర్పంచులు, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

**ప్రజా-పోలీసు సంబంధాల బలోపేతానికి కమ్యూనిటీ పోలీసింగ్ - లిసైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి-**

**45 వాహనాలు తాత్కాలిక సీజ్ -- సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 10**

ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 70 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని 45 వాహనాలను తాత్కాలికంగా సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి తమ వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన, ప్రజల రక్షణ, భద్రతాభావం కల్పించడంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు లేదా నేరచరిత్ర కలిగిన వ్యక్తులు ఆశ్రయం పొందుతున్నారా అనే విషయాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అద్దెకు ఇల్లు తీసుకోవడానికి వస్తే వారి పూర్తి వివరాలు సేకరించడంతో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనే నమ్మకాన్ని పెంపొందించడం, ప్రజా–పోలీసు సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్, ఫోన్ కాల్ బ్లాక్‌మెయిల్, ఓటీపీ మోసాలు, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్స్, ఫేక్ లింకుల ద్వారా జరిగే సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద కాల్స్, సందేశాలకు స్పందించకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా జూబి స్నిఫర్ డాగ్‌తో పాటు పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ డివైస్‌లను వినియోగించినట్లు అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, వారి వివరాలను ధృవీకరించడం, నేరస్తులను గుర్తించడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తున్నామని చెప్పారు. అలాగే 18 సంవత్సరాలు నిండని బాలికను వివాహం చేసుకోవడం, ఆమె అంగీకారం తెలిపినా కూడా చట్టం దృష్టిలో అది తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ప్రేమ పేరుతో మైనర్ బాలికను తీసుకువెళ్లడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు కూడా తీవ్రమైన నేరాల కింద పరిగణించబడతాయని హెచ్చరించారు. బాలల రక్షణ కోసం పోక్సో చట్టం కఠినంగా అమలవుతోందని తెలిపారు. వాహనాల కొనుగోలు సమయంలో అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని, ఆర్సీని తప్పనిసరిగా తమ పేరుపై బదిలీ చేసుకోవాలని సూచించారు. వాహనంపై ఫైనాన్స్ లేదా ఇతర బకాయిలు ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు మహేష్, రాజశేఖర్ రెడ్డి, జర్జ్, ఎసై లు, సిబ్బంది పాల్గొన్నారు



## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దిశ నిర్దేశించింది - మంత్రి పొన్నం ప్రభాకర్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 10**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 ు+ూ=జ బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు. మహిళలు ఆదా చేసుకున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని మంత్రి వివరించారు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపాయి కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు. లిఉమ్మడి మెదక్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో మెదక్ జిల్లాకు 20, సిద్దిపేట జిల్లాకు 23, సంగారెడ్డి జిల్లాకు 25 బస్సులు కేటాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సుల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పేర్కొన్నారు. లిమహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్దడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ శిభిరం

**నిజామాబాదు జూన్10 (మీడియా టుడే ప్రతినిధి):**

ఈ రోజు నిజామాబాద్ నగరంలో అమ్మ వెంచర్లోని ఎస్ఆర్కే కన్వెన్షన్ నందు నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శిక్షణ శిబిరం శిక్షకులు మహేష్ కొనగల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి బూత్ లెవెల్ ఏజెంట్గా నియమించిన ప్రతి ఒక్కరు ఈనెల 25వ తేదీ నుండి జరిగే ప్రత్యేక ఓటరు సవరణ సర్వేలో ప్రత్యేక దృష్టి పెట్టి నెల రోజులపాటు ఎక్కడ అవకతవకలు జరగకుండా చూసుకోవాలని, ఎందుకంటే బిజెపి ప్రభుత్వం ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లు ఉంటాయో సెక్యులర్ ఓట్లు ఉంటాయో వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తుందని, ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కూడా సర్వే నిర్వహించి బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగించిందని దాదాపు 90 లక్షల ఓట్లను తొలగించిందని అందుకే అక్కడ బిజెపి అధికారంలోకి రావడం జరిగిందని, అదేవిధంగా తమిళనాడు బీహార్ రాష్ట్రాలలో కూడా ఓట్లు తొలగించిందని, ఇప్పుడు బిజెపి తెలంగాణపై దృష్టి పెట్టిందని మళ్లీ వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ సారాధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని గమనించి తెలంగాణలో కూడా కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించడానికి బిజెపి ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు. కావున ప్రతి ఒక్క బి ఎల్ ఏ తమ బూత్ లలో ఓట్లు అవకతవకలు జరగకుండా చూడాలని సర్వేలో భాగంగా ప్రతి బిఎల్ఓ ప్రతి ఇంటికి మూడుసార్లు సందర్శించాల్సి ఉంటుందని, కానీ వారు ఒకసారి సందర్శించి ఇంట్లో లేరు అని సాకుతో ఓటర్లు తొలగించే ప్రయత్నం చేస్తారని, కానీ మీరు బిఎల్ఓ వెంటనే ఉంటూ అన్ని గమనించాలని, సందర్శించిన ప్రతి ఇంటికి ప్రతి ఓటరుకు ఏన్యుమరేషన్ ఫామ్ నింపాల్సి ఉంటుందని, దానికి మీరు రసీదు తీసుకోవాలని ఎవరి పేరు అయినా 2002 జాబితా ప్రకారం ఓటర్ లిస్టులో లేకుంటే ఫామ్ 6 ద్వారా వారిని అందులో జత చేయాలని, ఒకవేళ ఎవరైనా చనిపోతే డూప్లికేట్ ఉంటే ఫార్మ్ 7 ద్వారా అందులో నుంచి తొలగించాలని చేయాలని, ఏదైనా ఇంటి నెంబర్ గానీ ఇంటిపేరు గాని మార్పు ఉంటే ఫార్మ్ 8 ద్వారా సవరణ చేయాలని ఆయన తెలిపారు. సర్వేలో బి ఎల్ ఏ పాత్ర కీలకమైనదని మీరు అశ్రద్ధగా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం, మీ కార్పొరేటర్, మీ ఎమ్మెల్యే ఓడిపోయే అవకాశాలు ఉంటాయని, కావున ప్రతి బిఎల్ఏ తమకు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో చేయాలని మహేష్ అన్నారు. ఈ సందర్భంగా బి ఎల్ ఏలకు సర్వేలో చేయాల్సిన పనుల గురించి, సర్వే ఏవిధంగా కొనసాగుతుందో అని దానిపై పూర్తిగా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, మేయర్ ఉమారాణి, రాష్ట్ర రైతు కమిషన్ మెంబెర్ గడుగు గంగాధర్, రాష్ట్ర కళ్ళు గీతా కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, నూడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర మహిళా సంక్షేమ చైర్మన్ కవిత రెడ్డి, సీనియర్ నాయకులు రత్నాకర్, జావీద్ అక్రమ్, ఏఐసీసీ కో ఆర్డినేటర్ గన్ రాజ్, మాజీ టీపీకోకార్యదర్శి సుమన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ ,డిసిసి కార్పొరేషన్ కోశాధికారి శివ ప్రసాద్, ఉపాధ్యక్షులు అంతరెడ్డి విజపాల్ రెడ్డి, సలీం, కో ఆప్షన్ మెంబెర్ నరేంద్ర సింగ్, కార్పొరేటర్లు మనోహర్, ప్రవీణ్ యాదవ్, నరేందర్, అన్వార్, ఎర్రం గంగాధర్ మరియు డివిజన్ ఇంచార్జ్ లు, కార్యవర్గ సభ్యులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.



# ఎనగండ్లలో పేకాట స్థావరంపై దాడి

**ఏడుగురు పట్టివేత -- రూ.15,100 నగదు స్వాధీనం**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 10**



మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూల్చారం మండలంలోని ఏనుగండ్ల గ్రామంలో పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. మన్నే కిష్టయ్య కిరాణా షాప్ వెనుక భాగంలో కొందరు పేకాట ఆడుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.15,100 నగదుతో పాటు పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం కూల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో పేకాట, జూదం, మాదకద్రవ్యాల రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో జరిగే చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను స్వాగతించిన కాంట్రాక్ట్ వొకేషనల్ జూనియర్ లెక్చరర్లు

**ఖమ్మం జూన్ 10 (మీడియా టుడే)**



ఖమ్మం జిల్లా: రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ, గ్రాంట్–ఇన్–ఎయిడ్ సంస్థలు, కార్పొరేషన్లు, విశ్వ విద్యాలయాలు, సొసైటీలు, ఇతర సంస్థల ఉద్యోగులకు జీతాలు పారితోషికాలు ప్రతి నెల సకాలంలో చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ వొకేషనల్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవరకొండ పరుశురాం హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి బాధ్యతా యుతమైన పాలనకు ఈ నిర్ణయం నిదర్శనమని పేర్కొన్నారు. రెగ్యులర్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, హానరేరియం సిబ్బందికి జీతాలు పారితోషికాలు ఆలస్యం కాకుండా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించడం వేలాది మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం పరిపాలనా పార దర్శకత, సమర్థ వంతమైన పాలనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన కొనియాడారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ప్రభుత్వానికి కాంట్రాక్ట్ వొకేషనల్ జూనియర్ లెక్చరర్ల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వొకేషనల్ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో నిరంతరం కృషి చేస్తూ వారి సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న దేవరకొండ సైదులు కి అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వొకేషనల్ జూనియర్ లెక్చరర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వొకేషనల్ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇదే సానుకూల దృక్పథంతో ముందుకు సాగి వారి సేవలకు తగిన గుర్తింపు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవరకొండ పరుశురాం జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ వొకేషనల్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్

# తంగళ్ళపల్లిలో గరుడ విగ్రహం దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

**నిందితుడిని అరెస్ట్ చేసి విగ్రహం స్వాధీనం**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 10:**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాగశాలలో జరిగిన పంచలోహ గరుడ విగ్రహం దొంగతనం కేసును తంగళ్లపల్లి పోలీసులు అత్యంత సమర్థవంతంగా ఛేదించారు. ఈ ఏడాది జనవరి 22న జరిగిన ఈ చోరీకి సంబంధించిన వివరాలను సిరిసిల్ల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డి.ఎస్.పి కె.నాగేంద్ర చారి, సిరిసిల్ల రూరల్ సీఐ కె. నాగేశ్వర రావు వెల్లడించారు. జిల్లా న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడైన చైతన్య మణికంఠను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుడు తన సహచరులతో కలిసి దేవస్థానం యాగశాల నుండి పంచలోహ గరుడ విగ్రహాన్ని దొంగిలించినట్లు అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన స్వచ్ఛంద ఒప్పుకోలు సమాచారం మేరకు, వేములవాడ మండలం తెలుకుంట ఇంద్రనగర్ (అగ్రహారం) గ్రామంలోని అతని నివాసంలో దాచిపెట్టిన పంచలోహ గరుడ విగ్రహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన ఈ విగ్రహం సుమారు 15 నుండి 20 కిలోల బరువు ఉంటుందని, దీని విలువ సుమారు రూ.30,000/- వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. సంచలనం సృష్టించిన ఈ చోరీ కేసును అతి తక్కువ కాలంలోనే ఛేదించి, విగ్రహాన్ని స్వాధీనం చేసుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన తంగళ్ళపల్లి పోలీస్ సిబ్బందిని ఎస్‌డిపిఓ నాగేంద్ర చారి, సీఐ నాగేశ్వర రావు ప్రత్యేకంగా అభినందించారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన తంగళ్ళపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి, ఏఎస్ఐ జాన్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుళ్లు సంపత్, శ్రావణ్‌ల చొరవ, నిబద్ధతను వారు కొనియాడారు.. ఈ సందర్భంగా ఎస్‌డిపిఓ నాగేంద్ర చారి మాట్లాడుతూ, ప్రజలు తమ గ్రామాల్లోని దేవాలయాలు, ఇతర ఆధ్యాత్మిక కేంద్రాల భద్రత విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత లేదా అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# మోదీ 43 99 రోజుల పాలన

**కోరుట్ల బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**జగిత్యాల –** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల పట్టణంలో ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన 4399 రోజులు అనగా భారత ప్రధానిగా అత్యధిక రోజులు నిరంతరాయంగా సేవలు అందిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని ముందుకు సాగుతున్న ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు భారతదేశానికి సేవలు అందించాలని ప్రపంచంలోనే భారతదేశన్నీ ముందంజలో నడిపిస్తూ ఉండాలని కోరుట్ల పట్టణ వేములవాడ రోడ్డు లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో వారి పేరుపైన ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అత్యధిక రోజులు ప్రధానిగా కొనసాగుతున్న సందర్భంగా పట్టణంలోని రిటైర్డ్ టీచర్ తెలంగాణ ఉద్యమంలో జేఏసీ కన్వీనర్ గా ఉద్యమాన్ని ముందుకు నడిపించిన తునికి రాఘవులు, రక్తదానం చేయడం ఒక గొప్ప దానంగా వివరిస్తూ ఎంతోమందికి రక్తదాతగా ఎవరికి రక్తమవసరం ఉన్న ముందుగా గుర్తుకు వచ్చే పేరు కటకం గణేష్ ని కూడా ఈ సందర్భంగా సన్మానించుకోవడం జరిగింది

# ప్రత్యేక పూజలు



**రాయికల్-మీడియా టుడే-జూన్ 10:**
రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో బిజెపి నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 4399 రోజులు ఏకధాటిగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగా నిరంతరం ప్రజల సంక్షేమం, దేశ క్షేమం కోసం పని చేసిన ప్రదాని ఆయురారోగ్యాలతో ఉండాలని అభిషేకం, అర్చనలు చేసినట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ చిన్న ధర్మపురి, కౌన్సిలర్లు కునారపు మానస భూమేష్, పుర్రె శ్రీధర్, తోపారాపు ప్రశాంతి సురేష్, సుపరిపాలన కార్యక్రమ ఇన్చార్జి సామల్ల సతీష్, భాజపా పట్టణ ప్రధాన కార్యదర్శి బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, అల్లే నర్సయ్య, ఎల్ల గౌడ్, ఆడేపు రాజీవ్, బోడుగం శ్రీకాంత్ రెడ్డి, కైరం సుదర్శన్, వాసం నర్సయ్య, చింత రాజేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో అక్రమాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

**- ధర్మపురిలో ఇసుక తవ్వకాలు స్థానిక అవసరాలకే**

**- జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోలులో కొత్త రికార్డు**

**- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో యాసంగి సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యంలో ఏలాంటి అక్రమాలు లేవని ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరిగినట్లు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత యాసంగి సీజన్ లో జగిత్యాల జిల్లాలో 80వేల మంది రైతుల వద్ద 4.60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి అడ్లూరి తెలిపారు. ఈఏడాది యాసంగి సీజన్లో జిల్లాలో 5.12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 5.08లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. జిల్లాలో మొత్తం 436 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతం 417 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యాయని మంత్రి వివరించారు. మరో 19కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి వివరించారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకురూ.1,215కోట్లు విలువైన ధాన్యం కొనుగోలు చేయగా ఇప్పటి వరకు 79,736 మంది రైతుల ఖాతాల్లో రూ. 1,075కోట్లు జమ చేసినట్లు మంత్రి తెలిపారు. రాత్రి, పగలు తేడా లేకుండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశామని మంత్రి అడ్లూరి తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో 24గంటల పాటు అందుబాటులో ఉంటు రైతులకు సహకరించిన అధికారులను ఈసందర్భంగా మంత్రి అడ్లూరి అభినందనలు తెలిపారు. వడ్ల కొనుగోలులో ఏలాంటి అక్రమాలు లేవు.. జగిత్యాల జిల్లాలో వడ్ల కొనుగోలులో ఏలాంటి అక్రమాలు లేవని మంత్రి అడ్లూరి అన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డితో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వడ్ల కొనుగోలులో జగిత్యాల జిల్లాలో రూ. 107కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారని, వారు ఆరోపించినట్లు అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి అడ్లూరి అన్నారు. ప్రభుత్వంపై బురద జల్లె కార్యక్రమంలో భాగంగా ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అడ్లూరి ఆరోపించారు.. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేస్తే అవినీతి జరుగలేదు కాని జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లితేనే వడ్ల కొనుగోలులో అవినీతి జరిగిందా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానము





**రాయికల్-మీడియా టుడే-జూన్ 10:**
రాయికల్ పట్టణంలోని 10వ వార్డు మేరు సంఘ భవనంలో బుధవారం వార్డు సభ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి తడి చెత్త -పొడి చెత్త సేకరణ, పర్యావరణ పరిరక్షణ, నీటి పొదుపు, ఇంకుడు గుంతల ఏర్పాటు, మహిళల సంరక్షణ, అరైవ్ -ఎలైవ్, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మహిళ గ్రూప్ సభ్యులకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులను సాల్వతో ఘనంగా సన్మానించి కాలేజీ బ్యాగులను అందించారు. 10మంది చిన్నారులకు పలక, వాటర్ బాటిల్, స్లేట్ పెన్సిల్ బాక్స్ అందించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ హరీష్, సుష్మ, వార్డు అధికారి ప్రత్యూష, నాయకులు మచ్చ శేఖర్, బాపురపు నర్సయ్య, రాజీవ్, లింగంపల్లి సుభాష్, కాశవేణి రాజేష్, రాంప్రసాద్, గంగారెడ్డి, మల్లేష్, మెప్మా సుజాత, అనూష, శ్యామల, అంగన్వాడి టీచర్లు ఉమా, పుష్పలత, ఏఎన్ఎం ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

**11వ వార్డులో...**
పట్టణంలోని 11వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలపు సీజనల్ వ్యాధుల నుండి ఎలా అప్రమత్తంగా ఉండాలో ప్రజలకు వివరించారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, ఇతర అంటు వ్యాధుల గురించి మరియు ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళ సంఘం సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకట్, వార్డు ఇంచార్జ్ ప్రశాంత్, ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి పనులు

**రాయికల్-మీడియా టుడే-జూన్ 10:**
కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపల్ లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కౌన్సిలర్ కల్లెడ చిన్న ధర్మపురి అన్నారు. రాయికల్ పట్టణంలోని 12 వార్డ్ లోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు సభ నిర్వహించారు. కౌన్సిలర్ చిన్న ధర్మపురి మాట్లాడుతూ నిధులు లేకుండా ఇలాంటి మీటింగ్ లు ఎన్ని పెట్టినా ప్రజలకి ఉపయోగం లేదని, ఈ వేసవిలో నిధులు లేకున్నా వార్డ్ ప్రజలకి నీటి కష్టాలు లేకుండా చూస్తున్నామని, మున్సిపల్ పాలక వర్గం ఎన్నికైన నుండి కేంద్ర ప్రభుత్వం నిధులే వచ్చాయని వాటి తోనే ప్రజలకి నీటిని, మున్సిపల్ వద్ద నూతన మరుగుదొడ్లు నిర్మాణం చేపడుతున్నామని...రాష్ట్ర ప్రభుత్వం నుండి చిల్లి గవ్వ రాకపోగా ఇలా ప్రజా పాలన ప్రగతి పథంలో అనే కార్యక్రమాలు పెడుతూ ఉన్న మున్సిపల్ సాధారణ నిధులు ఖర్చు చేయాల్సి వస్తుందని వెంటనే నిధులు మంజూరు చేస్తే ఇలాంటి కార్యక్రమాలకి విలువ ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ చీరలు మహిళా సంఘాలకే ఇవ్వడం అందులో లేని వారికి ఇవ్వకపోవడం బాధాకరం



అని వెంటనే అందరికి చీరలు అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి, కోఆప్షన్ సభ్యులు ఇంతియాజ్ పర్వీన్, వార్డ్ ఆఫీసర్ మందుల ప్రసాద్, ఆర్పి మోర ఉమరాణి, అంగన్వాడీ కోయల్కర్ రాధిక, ఆశావర్కర్ కొటూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సందర్భం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-జూన్ 10:**
సందర్భం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ అంటూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హడావుడి చేస్తున్నారని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావసంత సురేష్ అన్నారు. రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో బుధవారం గంగపుత్ర సంఘశీ ఆధ్వర్యంలో జరిగిన గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో దావ వసంత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాయికల్ పట్టణంలో మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు పండుగలకు ఏదైనా ముఖ్యమైన పర్వదినం చూసుకొని చీరలు సారే పెట్టడం తెలంగాణ సాంప్రదాయం. కానీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ సందర్భం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ అంటూ నియోజకవర్గ మహిళలను ఆగమాగం చేస్తున్నారన్నారు. గత నాలుగు రోజుల క్రితం జగిత్యాల పట్టణంలో ఇందిరామ్మ చీరలు పంపిణీ చేస్తామని మహిళలను ఆధార్ కార్డు తీసుకొని రావాలని ఒక ఫంక్షన్ హాల్ లో గంటల తరబడి కూర్చోబెట్టి చివరకు పంపిణీ ప్రోగ్రాం రద్దు చేయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు పేరు మార్చి ఇందిరమ్మ చీర పేరు పెట్టి పంపిణీ చేయడం మహిళలు గమనించారన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క పథకం సజావుగా నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, బర్కాం మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మరంపెల్లి రాణి సాయి కుమార్, ఉదయశ్రీ, నాయకులు రామపతి రావు, రాజేందర్ గౌడ్, ప్రశాంత్ రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ నర్సరీపై ఇటీవల మాజీ జెడ్పీటీసీ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారణమైనవి

**రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఇకనైనా మానుకోండి**

**కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్**

**తొర్రూర్,జూన్ 10 (మీడియా టుడే)**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం హరిపిరాల రోడ్ లోని ఆయిల్ ఫామ్ నర్సరీపై ఇటీవల మాజీ జెడ్పీటీసీ మంగపెల్లి శ్రీనివాస్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ అన్నారు. నర్సరీ నిర్వహణపై వాస్తవాలను తెలుసుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.వారు అధికారంలో ఉన్న సమయంలో అనుసరించిన విధానాలనే ప్రస్తుతం కూడా అమలు చేస్తున్నారని, మట్టి, నీటి వినియోగం, మొక్కల పెంపకం, నిర్వహణ తదితర అంశాల్లో శాస్త్రవేత్తల సూచనల మేరకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వినియోగిస్తున్న మట్టిని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పరీక్షించి అనుకూలమని నిర్ధారించిన తర్వాతే ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై రైతులకు నష్టం చేస్తున్నారంటూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా ఆధారరహితమని పేర్కొన్నారు.రైతులకు సంబంధించిన అంశాలను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదని,వ్యక్తిగత ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు.అనంతరం ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి దయాకర్ మాట్లాడుతూ...గోపాలగిరి ఆయిల్ ఫామ్ నర్సరీపై ఇటీవల కొందరు నాయకులు చేసిన వ్యాఖ్యలు, పత్రికల ద్వారా ప్రచారం చేస్తున్న ఆరోపణలు రైతుల్లో అపోహలు సృష్టించే విధంగా ఉన్నాయని జిల్లా అదనపు అధికారి దయాకర్ అన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలు, టీజీ ఆయిల్ ఫెడ్ రాష్ట్ర కార్యాలయం నిర్దేశించిన మార్గదర్శకాలు, నియమ నిబంధనల ప్రకారమే నర్సరీ నిర్వహణ జరుగుతోందని స్పష్టం చేశారు. నాసిరకం విత్తనాలు,నాసిరకం మొక్కలు ఉన్నాయన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు.ఆయిల్ ఫామ్ విత్తనాలు దేశీయంగా ఉత్పత్తి చేయబడవని, విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటామని తెలిపారు. ప్రైమరీ నర్సరీలో మొలకల దశలో సుమారు 10 శాతం, నాలుగు నెలల తర్వాత సెకండరీ నర్సరీకి మార్చే సమయంలో మరో 5 శాతం వరకు సహజసిద్ధమైన మరణాల శాతం (మోర్టాలిటీ) ఉండటం సాధారణ ప్రక్రియేనని వివరించారు. దీనిని నాసిరకం మొక్కలుగా పేర్కొనడం సరైనది కాదన్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103